నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
మంగళవారం
4-6-2024
పేజీలు 5
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



నేడే నే'తల' రాతలు

-ఏయూలో కౌంటింగ్ కౌంట్ డౌన్ -3 వేల మంది పోలీసులతో భారీ భద్రత మధ్య ఓట్ల లెక్కింపు -144 సెక్షన్ అమలు.. రెడ్ జోన్ ఏయూ -పోలీస్ ఆంక్షలు కఠినం -సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: ఎన్నికల బరిలో నిలిచిన నేతల రాతలు తేలేందుకు మరి కొన్ని గంటలు మాత్రమే సమయం ఉంది. సమరంలో గెలిచి, విజేతగా ఎవరు నిలుస్తారో మంగళవారం తేలనుంది. ఎన్నికల లెక్కింపునకు కౌంట్ డౌన్ ప్రారంభం కావడంతో అభ్యర్థులతో పాటు ప్రజలు నరాలు తెగే ఉత్కంఠ, ఊపిరి సలపని టెన్షన్‌తో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత నెల 13వ తేదీన పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ కు సుదీర్ఘ సమయం ఉండడంతో కొంతమంది మినహా మిగిలిన అభ్యర్థులు అందరూ ఇతర రాష్ట్రాలకు వెళ్లి శుక్ర, శనివారమే జిల్లాకు చేరుకున్నారు. కౌంటింగ్ నేపథ్యంలో తమ ఏజెంట్లకు సూచనలు, సలహాలతో అప్రమత్తం చేస్తున్నారు. జిల్లాకు సంబం ధించి నగరంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుండడంతో ప్రధాన పార్టీల రాజకీయ నేతల సందడి పెరిగింది. గెలుపోట ములపై పోటీ చేసిన అభ్యర్థులు ఎవరికి వారు తమ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నా, అసలు ఫలితాలు కొన్ని గంటల్లో తేలనుంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై ఎవరికి వారు తమ అంచనాలు చెబుతున్నా.. సరైన స్పష్టత ఇవ్వలేక పోతున్నారు. ఫలితాలపై నేతలు

మిగతా 2లో

నేటి నుంచి పిడుగులతో కూడిన వర్షాలు

- కోస్తాంధ్రలోకి ప్రవేశించిన రుతుపవనాలు - ఇక ఎప్పుడైనా వర్షాలే..!

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: రుతి రుతుపవ నాలు కోస్తాంధ్ర మరికొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. పశ్చిమమధ్య మరియు వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి మరింత విస్తరించాయని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీనితో పాటుగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా నైరుతి బంగాళాఖాతానికి ఆనుకుని దక్షిణకోస్తా –ఉత్తర తమిళనాడు ప్రాంతంలో ఆవర్తనం కొనసాగుతుందన్నారు. వీటి ప్రభావంతో మంగళవారం నుంచీ అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం విజయనగరం, అల్లూరిసీతా రామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు–గొర్రెల కాపరులు చెట్లు, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు.

ఉదయం 6 గంటలకే పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం తెరవాలి

- ఫలితాల వెల్లడిలో జాప్యం వద్దు -అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూం తెరవాలి -అంతా వీడియో తీయాల్సిందే..! -ఆర్వోలకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున -ఎప్పటికప్పుడు మీడియాకు వివరాలు అందజేయాలని సూచన

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే రౌండ్ వారీ ఫలితాలను ఎప్పటికప్పుడు వెల్లడించాలని, జాప్యం జరగకుండా చూసుకోవాలని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున సూచించారు. వెంటవెంటనే నిర్దేశిత వెబ్ సైట్లలో అప్లోడ్ చేయటంతో పాటు మీడియాకు కూడా ఫలితాలను మీడియా ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై ఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ ఏజెంట్లకు కనీస వసతులు కల్పించాలని, జాతీయ, ప్రాంతీయ గుర్తింపు పొందిన పార్టీల వారికి ముందు వరుసలో, రిజిస్టర్ అయ్యి గుర్తింపు పొందని పార్టీల ఏజెంట్లకు రెండో వరుసలో, స్వతంత్ర అభ్యర్థుల తాలూక ఏజెంట్లు మూడో వరుసలో కుర్చీలు వేయాలని సూచించారు. వారికి తాగునీటి వసతి కౌంటింగ్ కేంద్రం కింది భాగంలో ఏర్పాటు చేయాలన్నారు. చెల్లింపు విధానంలో ఏజెంట్లకు భోజనం సమకూర్చాలని చెప్పారు. కేంద్రంలోపలకి వచ్చే ఏజెంట్లు ఫోన్లు తీసుకురావడానికి వీలు లేదని, ఒక బాల్ పాయింట్ పెన్ను లేదా పెన్సిల్, తెల్లకాగితం తెచ్చుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏజెంట్లు రౌండ్ల వారీ ఫలితాలను, ఇతర వివరాలను రాసుకోవడానికి వీలుగా అభ్యర్థుల వివరాలతో కూడిన జాబితాలను ఆర్వోలు అందించవచ్చని సూచించారు. ఆర్వోలు అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించాలని

మిగతా 2లో

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

- మన్యం జిల్లాలో మొదటి ఫలితం పార్వతిపరం కావచ్చు -అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టీకరణ

పార్వతీపురం, జూన్ 3, మేజర్‌న్యూస్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా ఎస్ పి విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ సోబిక లతో కలిసి పరిశీలించారు. ఉద్యాన కళాశాలలో జిల్లాలో నాలుగు శాసన సభ నియోజక వర్గాల ఇవిఎం ఓట్ల లెక్కింపుతో సహా అరకు పార్లమెంటు నియోజక వర్గానికి చెందిన మొత్తం పోస్టల్ బ్యాలెట్లు, నాలుగు శాసన సభ నియోజక వర్గాల పరిధిలోని పార్లమెంటు ఇవిఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపుకు 8 కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక కౌంటింగ్ హాల్ వెరసి 9 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఇవిఎం ఓట్ల లెక్కింపుకు ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు 14 టేబుల్ లు, పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 20 టేబుల్ లు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ఇనుప మెస్ లతో గట్టి భారికేడింగ్ ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ హాల్ లలో ఏసి లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్ళుటకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆ మార్గంలో సి ఆర్ పి ఎఫ్, సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది భద్రత ఉంటుందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 158 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్లు నిరంతర నిఘాలో ఉంటాయని ఆయన వివరించారు. ఇతరులు డ్రోన్లు, ఎగిరే పరికరాలు ఆ ప్రాంతంలో ఎగరవేయకుండా నో ఫ్లై జోన్ గా ప్రకటించామని ఆయన చెప్పారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అన్నింటినీ

మిగతా 2లో

ప్రతీ నియోజకవర్గానికి క్విక్ రియాక్షన్ టీం

-నగర వ్యాప్తంగా 137 పికెట్స్, 79 పెట్రోలింగ్ పార్టీలు -650 మంది రౌడీ షీటర్ల బైండోవర్ : పోలీస్ కమిషనర్ రవి శంకర్ వెల్లడి

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ సందర్భముగా నగర పోలీస్ కమిషనర్, అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ ఏ.రవి శంకర్ సోమవారం కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్లు, అన్ని నియోజక వర్గాల ఓట్ల కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి తుది ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. మరి కొన్ని గంటలలో ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగనున్న నేపథ్యంలో ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తు చర్యలను నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ , జాయింట్ సీపీతో కలిసి స్వయంగా పరిశీలించారు, ముందుగా జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునతో కలిసి అన్ని నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి, అందులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎలక్షన్ కమిషన్ వారి నియమ నిబంధనలను అనుసరించి విధులు నిర్వహించాలని, అందరూ కూడా సీసీటీవీ పర్యవేక్షణలో ఉంటారని, కౌంటింగ్

మిగతా 2లో

సూక్ష్మ పరిశీలకులు పాత్ర అత్యంత కీలకం

- లెక్కించే ప్రక్రియ శాంతియుతంగా నిర్వహించాలి - ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించబడవు : పరిశీలకులు శేఖర్ విద్యార్థి

శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్: ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు నిర్వర్తించే పాత్ర అత్యంత కీలకమని, సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు కలిసికట్టుగా పని చేయాలని లెక్కింపు ప్రక్రియ సూక్ష్మ పరిశీలకులకు ఆదేశించారు. సోమవారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో సార్వత్రిక ఎన్నికలు–2024 నేపద్యంలో జూన్ 4 వ తేదీన నిర్వహించనున్న లెక్కింపు ప్రక్రియపై రెండవ విడత సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్య

మిగతా 2లో

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం - పార్లమెంటు బరిలో 15, అసెంబ్లీకి 77 మంది పోటీ - అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విజయనగరం బ్యూరో, జూన్ 3, మేజర్‌న్యూస్: ప్రజలంతా ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం నిర్వహించేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఆమె సోమవారం సాయంత్రం లెండి ఇంజనీరింగ్ కళాశాల, జెఎన్‌టియుజివిలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు సైతం కౌంటింగ్‌కు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 8 గంటలకు మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుంది. అరగంట తరువాత ఈవిఎం ఓట్ల లెక్కింపు మొదలవుతుంది.

బరిలో 92 మంది అభ్యర్థులు

మే 13న జరిగిన ఎన్నికల్లో జిల్లాలో మొత్తం 92 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. విజయనగరం పార్లమెంటు స్థానంలో 15 మంది పోటీ చేయగా, జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 77 మంది పోటీ పడ్డారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో 15 మంది, ఎస్.కోట నియోజకవర్గంలో 12మంది, నెల్లిమర్లలో 12 మంది, గజపతినగరంలో 13 మంది, చీపురుపల్లిలో 7 గురు, రాజాంలో 10 మంది, బొబ్బిలిలో

మిగతా 2లో

విజేతలెవరో తేలేది నేడే..!

-ఆందోళనలో ప్రధాన పార్టీల అభ్యర్థులు -గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

విజయనగరం బ్యూరో, జూన్ 3, మేజర్‌న్యూస్: రాష్ట్ర శాసనసభ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం జరగనుంది.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాతకాలు తేలనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గెలుపు పై ఎవరిదిమాలో వారు ఉన్నప్పటికీ లోలోపల ఆందోళన పడుతున్నారు. విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు శృంగవరపుకోట నియోజక వర్గం కౌంటింగ్ విజయనగరంలో నిర్వహిస్తున్నారు. పోలింగ్‌కు కౌంటింగ్ కు చాలా రోజుల వ్యవధి ఉండడంతో ఎమ్మెల్యేలు గా , ఎం.పి.లుగా పోటీ చేసే అభ్యర్థుల గుండెల్లో టెన్షన్ మొదలైంది.ఎన్నికల కౌంటింగ్ గంటల వ్యవధిలోనే ఉండడంతో ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతోందన్న ఆందోళన లో ఉన్నారు అభ్యర్థులు. గత సారి కంటే ఈ సారి పోలింగ్ శాతం పెరగడంతో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో అన్నా ఆందోళన లో ఉన్నారు.2024 అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల నాడిని రాజకీయ నాయకులు అంచనా వేయలేక పోతున్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పథకాలకు ఓటర్లు పట్టం కడతారా..? తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు పట్టం కడతారా..? అన్నది తెలియాలి.ప్రధాన రాజకీయ పార్టీలు మాత్రం గెలుపు పై ధీమాతో ఉన్నాయి.విజయనగరం నియోజక వర్గంలో వైసీపీ తరపున కోలగట్ల వీరభద్రస్వామి, కూటమి తరపున పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, గజపతినగరం నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున బొత్స అప్పల నరసయ్య, కూటమి తరపున కొండపల్లి శ్రీనివాస్, బొబ్బిలి నుంచి వైసీపీ తరపున సంబంగి వెంకట చిన అప్పల నాయుడు, కూటమి తరపున బేబీ నాయనా, నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి వైసిపి తరపున బడ్డుకొండ అప్పలనాయుడు, కూటమి తరపున లోకం నాగ మాధవి, చీపురుపల్లి నుంచి వైసి పి తరపున బొత్స సత్యనారాయణ, కూటమి నుంచి కళా వెంకటరావు, రాజాం నుంచి వైసీపీ నుంచి తలే రాజేష్, కూటమి నుంచి కొండ్రు మురళి మోహన్, ఎచ్చెర్ల నుంచి వైసీపీ తరపు న గొర్లె కిరణ్ కుమార్ , కూటమి తరపున ఎన్. ఈశ్వంరావు, శృంగవర పుకోట నుంచి వైసిపి తరపు న కడుబండి శ్రీనివాసరావు, కూటమి తరపున కోళ్ల లలిత కుమారి, విజయనగరం పార్లమెంట్‌కు వైసీపీ

మిగతా 2లో

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఈసీ నిబంధనలు తు.చ. పాటించాలి

మలివిడత హ్యాండ్ హెల్డ్ శిక్షణలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపులో ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలు, ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను తు.చ. పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా అధికారులు, సిబ్బంది పూర్తిగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో

మిగతా 2లో

నేడే నే'తల' రాతలు

(మొదటి పేజీ తరువాయి)

అవగాహనకు వచ్చినా స్పష్టమైన ఫలితాలు ఈవీఎం మాత్రమే వెల్లడించనుంది. ఏది ఏమైనా మంగళవారం మధ్యాహ్నంలోగా అభ్యర్థుల భవితవ్యంతో పాటు వీరిపై రూ. కోట్లలో పందెం కాసిన బెట్టింగ్ రాయుళ్ల జాతకం తేలిపోనుంది.

విశాఖకు కౌంటింగ్ ఫీవర్...!

విశాఖ జిల్లాకు కౌంటింగ్ ఫీవర్ సోకింది. యువకుల నుంచి వృద్ధుల దాకా, వ్యాపారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకూ అంతా ఎన్నికల ఫలితాలపైనే ఆసక్తి చూపిస్తున్నారు. ఎన్నికల జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు ఒకలా గడిపితే, చివరి రోజులు మాత్రం ఉత్కంఠకు గురవుతున్నారు. ఎప్పుడు 4వ తేదీ వస్తుందా? ఫలితాలు ఎప్పుడొస్తాయా? జిల్లాలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు రాబోతున్నాయి? ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? అని సర్వత్రా చర్చ సాగిస్తున్నారు. ఆ రోజు వెలువడే ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అభ్యర్థుల గెలుపుపై కొందరు పందేలు కాస్తుం డగా మరి కొందరు మాటలతో గెలిచే అభ్యర్థి ఆయనే అంటూ తేల్చి చెబుతున్నారు. అయితే కౌంటింగ్ కేంద్రాల వరకు ఇతరులకు అనుమతి లేకపోవడంతో ఫలితాలు రౌండ్ల వారిగా మెజారిటీని టీవీ, సెల్ ఫోన్ల ద్వారా ప్రసారాల్లో తెలుసుకునేందుకు తహతహ లాడుతున్నారు.

పకడ్బందీగా లెక్కింపునకు ప్రణాళిక..!

విశాఖ జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో, పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అంతా ఏయూ లోనే నిర్వహిస్తుండడంతో జిల్లా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియ పకడ్బందీగా చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గాల వారిగా టేబుళ్ల, రౌండ్లు ఖరారు చేసి అందుకు తగ్గట్టు సిబ్బంది నియమించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్టను అమలు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు రెండు కిలోమీటర్ల పరిధి వరకు రెడ్ జోన్ ప్రకటించారు.

ఘనంగా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: విశాఖ నగరం లోని దండుబజార్ వద్ద అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవాన్ని సంఘం నూతన అధ్యక్షుడు డాక్టర్ దాడి సత్యనారాయణ ట్రస్టు బోర్డు సంస్థ చైర్మన్ పెబ్బిలి రవికుమార్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం దాడి సత్యనా రాయణ మాట్లాడుతూ ఈ సంఘానికి మంచి చేయాలనే లక్ష్యంతో తెలికుల కులస్థు లను ఒక తాటిపైకి తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రతి కుల సభ్యులకు ఇళ్లు లేని వారికి ఇళ్లు అందించడంతో పాటు, చాలా మందికి సామాజికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కన్వీనర్ ఏర్నేటి తాత రావు, కార్యదర్శులు చిత్రడ అప్పారావు, పేరూరి గణేష్, కోశాధికారి ఎర్నేటి సన్యాసిరావు, ఏపి గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ కనక సూర్య పద్మావతి,లీగల్ అడ్వజర్ తెలుకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

8 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

పార్లమెంటుకు 81.05 శాతం ఓట్లు నమోదు :

గత నెలలో జరిగిన ఎన్నికల్లో విజయనగరం పార్లమెంటు స్థానంలో మొత్తం 81.05 శాతం ఓటింగ్ నమోదయ్యింది. ఎచ్చెర్లలో 83.28 శాతం, రాజాంలో76 శాతం, బొబ్బిలిలో 80.34 శాతం, చీపురుపల్లిలో83.48 శాతం, గజపతినగరంలో 86.44 శాతం, నెల్లిమర్లలో 88.25 శాతం, విజయనగరంలో 71.84 ఓట్ల శాతం నమోదయ్యింది. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు కలిపి సగటున 81.33 ఓట్ల శాతం నమోదయ్యింది. రాజంలో 76 శాతం, బొబ్బిలిలో 80.34 శాతం, చీపురుపల్లిలో 83.48 శాతం, గజపతినగరంలో 86.44 శాతం, నెల్లిమర్లలో 88.25 శాతం, విజయనగరంలో 71.84 శాతం, శృంగవరపుకోట లో85.45 శాతం ఓట్లు నమోదయ్యాయి.

జిల్లాలో 19738 పోస్టల్ బ్యాలెట్లు :

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 19738 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. వీటిలో రాజాం అసెంబ్లీ నియోజకవర్గంలో 3000 పోస్టల్ ఓట్లు, బొబ్బిలిలో 2917 , చీపురుపల్లిలో 1851 , గజపతినగరంలో 2408 , నెల్లిమర్లలో 2097 , విజయనగరంలో 4838 , శృంగవరపుకోట నియోజకవర్గంలో 2627 పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి. విజయనగరం పార్లమెంటు స్థానంలో మొత్తం 19545 పోస్టల్ ఓట్లు వచ్చాయి. ఇవి కాకుండా ఆబ్‌సెంటీ ఓటర్లు కేటగిరీ క్రింద 85 ఏళ్లు పైబడిన వృద్ధులు 147 మంది, విభిన్న ప్రతిభావంతులు 85 మంది ఇంటివద్ద ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా సర్వీసు ఓటర్లకు ఇచ్చిన ఈటిపిబి ఓట్లను మంగళవారం ఉదయం 8 గంటలు వరకు స్వీకరించి లెక్కించనున్నారు.

రెండు చోట్ల లెక్కింపు కేంద్రాలు:

జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కోసం రెండు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో నెల్లిమర్ల, రాజాం, చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం తదితర 5 నియోజక వర్గాలకు సంబంధించి, అసెంబ్లీ మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. విజయనగరం, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గాలకు మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ కు జె ఎన్ టి యు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు పూర్తి చేయడం జరిగింది.

ఉదయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభం:

జూన్ 4 వ తేదీన ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుంది, అరగంట తర్వాత ఈ వీ ఎం ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. అన్నిచోట్లా అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్ కు వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. విజయనగరం పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో (ఎచ్చెర్ల తో సహా) పార్లమెంటుకు పోలైన పోస్టల్ బ్యాలెట్లన్నీ లెండి ఇంజనీరింగ్ కళాశాలలోనే లెక్కించడం జరుగుతుంది. అసెంబ్లీకి పోలైన పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం ఓట్లను మాత్రం జిల్లాలోని ఆయా నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లోనే లెక్కిస్తారు.

14 టేబుళ్లు ఏర్పాటు:

అసెంబ్లీ పోస్టల్ బాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో కేంద్రంలో నాలుగు టేబుళ్ల ను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా అన్ని నియోజక వర్గాల పార్లమెంట్ పోస్టల్ బాలెట్ ఓట్ల లెక్కింపు కోసం లెండి కళాశాల లెక్కింపు కేంద్రంలో 20 టేబుళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ.వీ.ఎం.ల ఓట్ల లెక్కింపు కేంద్రంలో వరుసకు ఏడు చొప్పున మొత్తం 14 టేబుళ్లు చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రంలో నాలుగు టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఈటిపిబి ఓట్ల లెక్కింపునకు అదే హాలులో మూడు టేబుళ్లను ఏర్పాటు చేశారు.

రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు:

అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా రాజాంకు 21 రౌండ్లు, బొబ్బిలికి 19, చీపురుపల్లి కి 19, గజపతినగరం కు 19, నెల్లిమర్ల కు 18, విజయనగరం కు 19, ఎస్.కోట కు 20 రౌండ్ల చొప్పున ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని టేబుళ్ల వద్దా లెక్కింపు పూర్తయి, ఆ రౌండ్ ఫలితాలను ప్రకటించిన తరువాతే తదుపరి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి అధికారికంగా తొలి ఫలితం వెలువడే అవకాశం ఉంది.

972 మంది కౌంటింగ్ సిబ్బంది :

రాండమైజేషన్ ద్వారా మొత్తం 972మందిని కౌంటింగ్ కోసం కేటాయించగా,వీరిలో కౌంటింగ్ సూపర్వైజర్లు 289 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లు 340 మంది, మైక్రో అబ్జర్వర్లు 343 మందిని నియమించడం జరిగింది. ఈ వి ఎం ల కౌంటింగ్ కోసం ప్రతి టేబుల్ వద్దా ఒక కౌంటింగ్ సూపర్వైజర్ (గెజిటెడ్), ఒక కౌంటింగ్ అసిస్టెంట్ , ఒక కౌంటింగ్ స్టాఫ్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. పోస్టల్ బాలెట్ కౌంటింగ్ కోసం ప్రతీ టేబుల్ వద్దా ఒక సహాయ రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్ (గెజిటెడ్), ఇద్దరు కౌంటింగ్ అధికారులు (గెజిటెడ్) , ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. ఈటిపిబీఎస్ కు సంబంధించి ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్ , ఒక అసిస్టెంట్, ఒక ఎ ఆర్ ఓ ఉంటారు.

సెల్‌ఫోన్లకు అనుమతి లేదు:

కౌంటింగ్ కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు తదితర ఏవిధమైన ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదు. ఏజెంట్లు పెన్ను, పెన్సిల్, 17 సి ఫారం, చిన్న నోట్‌బుక్ మాత్రమే తమతోపాటు తీసుకొని రావాలి.

పరిశీలించనున్న 7గురు అబ్జర్వర్లు:

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు, అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న కౌంటింగ్ ను పరిశీలించడానికి ఏడుగురు పరిశీలకులు నియమితులయ్యారు. వీరంతా లెక్కింపు కేంద్రాల్లో ఉండి ఈ ప్రక్రియను మొత్తం పరిశీలిస్తారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గానికి హనీష్ చాబ్రా, శృంగవరపుకోటకు సీతారామ్ జాట్, నెల్లిమర్ల డాక్టర్ డెబజిత్ ఖనికర్, చీపురుపల్లికి అబ్దుర్ రకీబ్ షేక్, గజపతినగరానికి స్నేహాల్ ప్రతాప్ భోస్లే, బొబ్బిలికి అరవింద్ కుమార్ పాండే, రాజాం నియోజకవర్గానికి అతుల్ కుమార్ నియమితులయ్యారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు:

జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉంటుంది. లెక్కింపు కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు, నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరాలు,రెండు డ్రోన్లు నిరంతర నిఘా ఉంటుంది. డ్రోన్లు, ఎగిరే పరికరాలు ఆ ప్రాంతంలో ఎగరవేయకుండా, లెక్కింపు కేంద్రాలను నో ఫ్లై జోన్ గాప్రకటించడం జరిగింది. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యాక కూడా ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు. సోమవారం సాయంత్రం 6 గంటలు నుంచి మంగళవారం రోజంతా జిల్లాలో మద్యం విక్రయాలు, వినియోగం నిషేదించడం జరిగింది.

వేర్వేరు పార్కింగ్ జోన్లు :

లెక్కింపు కేంద్రాలవద్ద వాహనాల పార్కింగ్ కోసం కౌంటింగ్ అధికారులకు, ఏజెంట్లకు వేర్వేరుగా పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగింది. కౌంటింగ్ కేంద్రాల్లోకి వాహనాలకు అనుమతి లేదు. పాస్ ఉన్నవారికి మాత్రమే లెక్కింపు కేంద్రం లోనికి అనుమతి ఉంటుంది. లోపల ఉన్నంతసేపు ప్రతీఒక్కరూ తప్పనిసరిగా పాస్ ధరించాలి.

పబ్లిక్ కమ్యూనికేషన్ రూం :

రెండు కౌంటింగ్ సెంటర్ల వద్దా అభ్యర్థులు, ఏజెంట్ల మొబైల్ ఫోన్లను స్వీకరించి భద్రపరచడానికి పబ్లిక్ మ్యూనికేషన్ రూంలను ఏర్పాటు చేశారు. ప్రతీఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌ను ఇక్కడే డిపాజిట్ చేయాలి.

లవసరమైనప్పుడు వచ్చి తమ ఫోన్‌ను తీసుకొని పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ వద్ద మాత్రమే మాట్లాడాల్సి ఉంటుంది. మళ్లీ లెక్కింపు కేంద్రాల్లోకి వెళ్లేటప్పుడు సెల్‌ఫోన్ ను తిరిగి స్వాధీనపర్చాలి.

ప్రథమచికిత్సా కేంద్రాలు:

అత్యవసర పరిస్థితిలో వైద్య సేవలను అందించేందుకు కౌంటింగ్ సెంటర్ల వద్దా ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఉదయం 6 గంటలకే పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం తెరవాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ చెప్పారు. సంయమనం పాటించాలని, క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. డేటా ఎంట్రీ సిబ్బందిని, నివేదికల జాబితాను అందుబాటులో ఉంచుకోవాలని, ఫలితాల వివరాలను ఈసీఐ ఎన్కోర్ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని, అదే విధంగా మీడియాకు కూడా నిర్దేశిత అధికారుల ద్వారా సమాచారం అందజేయాలని పేర్కొన్నారు. ఈటీపీబీఎస్ ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను జూన్ 4వ తేదీ ఉదయం 7.59 గంటల వరకు కూడా అనుమతించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. పోస్టల్ డిపార్ట్మెంట్కు వచ్చిన ఆయా బ్యాలెట్లు నిర్ణీతి సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు శాఖ వారితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉదయం 6.00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లను తెరవాలని, ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను ఉదయం 7.30 గంటలకు తెరవాలని సూచించారు. ఈ ప్రక్రియ అంతా అభ్యర్థులు లేదా ఏజెంట్ల సమక్షంలో జరగాలని, వీడియోగ్రఫీ చేయాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విషయంలో ఈసీ ఇచ్చిన ఆదేశాలను, నిబంధనలను అనుసరించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు పాల్గొన్నారు.

ప్రతీ నియోజకవర్గానికి క్విక్ రియాక్షన్ టీం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలకు నిర్ణీత గడువులోగా చేరుకోవాలని, అనుమతి లేనివారు వారి సెల్ ఫోన్ లు తీసుకురాకపోవడం ఉత్తమమని, కేటాయించిన పార్కింగ్ లో తమ వాహనాలు పార్క్ చేసుకొని, సిబ్బంది అందరూ ఎలాంటి జాప్యం లేకుండా ముందుగా ఓట్ల కౌంటింగ్ కేంద్రాలను చేరుకోవాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్లు, కౌంటింగ్ కేంద్రాల భద్రతలో మొదటి అంచెలో విధులు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలకు సీపీ గారు, జాయింట్ సిపి గారితో కలిసి బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. వారి వసతి, భోజన సదుపాయాల కొసం ఆరాతీశారు,అందరూ కూడా సీసీటీవీ పర్యవేక్షణలో ఉంటారని, అనుమతి పాస్ ఉన్న వారిని మాత్రమే లోపలకు అనుమతించాలని, మీరు చురుగ్గా ఉంటూనే ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వారిని తనిఖీ చేయాలని , అందరూ పూర్తిగా తమకు కేటాయించిన మొదటి అంచె పరిధిలో తమ విధులు నిర్వహించాలని తెలిపారు. సాయంత్రం ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల డా.వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియం నందు నగర పోలీసు అధికారులకు రేపు జరుగబోయే కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతముగా నిర్వహించుట కొరకు సీపీ, జాయింట్ సీపీతో కలిసి బ్రీఫింగ్ ఇవ్వడం జరిగినది. అందులో భాగముగా అధికారులు వారి సిబ్బంది తో పాటుగా అందరూ తమకు విధులు కేటాయించిన స్థానాలకు ఉదయం 04:00 గంటలకు చేరుకోవాలని, పార్కింగ్ కేటాయించిన ప్రాంతాలలోనే పార్కింగ్ చేసుకోవాలని, అందరూ ఎలక్షన్ కమీషన్ వారి నియమ నిబంధనలను అనుసరించి విధులు నిర్వహించాలని, సిబ్బంది అందరికీ బోజన వసతిలో ఏటువంటి జాప్యం జరుగకుండా చూడాలని, మద్యం సేవించారని అనుమానం కలిగితేనే బ్రీత్ ఎనలైజర్లను వినియోగించాలని, విధులను సక్రమంగా సమయస్ఫూర్తి తో నిర్వహించాలని, ఉదయం 6:30 నుండి 7:30 గంటల మధ్య ఎక్కువ పార్టీ శ్రేణులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతీ కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ సంఖ్యలో డి.ఎఫ్.ఎం.డి లు ఏర్పాటు చేసి, ఎక్కువ మంది సిబ్బందితో తనిఖీ లు నిర్వహించి, తక్కువ సమయంలో లోపలకు పంపే ప్రయత్నం చేయాలని, పదునైన, ప్రమాద కరమైన వస్తువులను, మధ్యాన్ని, అనుమతిలేని వ్యక్తులను అనుమతించరాదని, అనుమతి కలిగిన వారి మొబైల్ ఫోన్లను, వారి అనుమతి పత్రం చూసి అనుమతించాలని, అందరితో సమన్వయం చెందుతూ, యెటువంటి దుందుడుకు చర్యలు తీసుకోకుండా, ప్రశాంతముగా కౌంటింగ్ ప్రక్రియ ముగిసేటట్లు విధులు నిర్వహించాలని, కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత, తదుపరి ఆదేశాలు అందుకునే వరకూ అధికారులు మరియు సిబ్బంది అందరూ వారికి కేటాయించిన విధులు వద్దే ఉండాలనీ, ఏదైనా అనుకోని పరిస్థితులు తలెత్తితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, ఎలక్షన్ల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తక్షణం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. ఈ సందర్భముగా నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ మాట్లాడుతూ కౌంటింగ్ జరగబోతున్న ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణతో పాటుగా, నగర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల పరిధిలలో పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగింది, సుమారు 3000 సిబ్బందితో ఏర్పాటు చేసిన ఈ బందోబస్తులో నగర వ్యాప్తంగా 133 సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో గట్టి భద్రత ఏర్పాటు చేయడం తో పాటుగా నగర వ్యాప్తంగా 137 పికెట్స్,79 పెట్రోలింగ్ పార్టీలను, ప్రతీ నియోజక వర్గానికి ఒక క్విక్ రియాక్షన్ టీమ్ లను ఏర్పాటుచేయడం జరిగినది, 230 ట్రబుల్ మొంగర్స్, 650 రౌడీ షీటర్లను బైండోవర్ చేయడం జరిగినది.

కౌంటింగ్ కేంద్రాలతో పాటుగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణమంతా పూర్తిగా సీసీటీవీ పర్యవేక్షణలో ఉన్నదనీ, సమస్యాత్మక ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు అన్నీ కూడా సీసీటీవీ కెమెరాల ద్వారా, బాడీ వార్న్ కెమెరాల ద్వారా కమాండ్ అండ్ కంట్రోల్ రూం తో అనుసంధానించబడి 24/7 పోలీసు పర్యవేక్షణలో ఉండడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ నగరమంతా 114 సెక్షన్ విధించిన విషయం విధితమే కావునా ఓట్ల లెక్కింపు సందర్భముగా అందరూ సంయమనం పాటిస్తూ, యెటువంటి చట్టవ్యతిరేక చర్యలలో పాలుపంచుకోకుండా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతముగా నిర్వహించుటకు పోలీసులకు సహకరించాలని తెలియజేయడం జరిగినది.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కంట్రోల్ రూం కు అనుసంధానం చేశామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. లెక్కింపు కేంద్రం వద్ద గట్టి బందోబస్తు, నిఘా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పోలీస్ సూపరింటెండెంట్, ఏఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, 17 మంది సిఐ లు, 24 మంది ఎస్ ఐ లు తో సహా ఐదు వందల మంది పోలీసు బందోబస్తు, ఒక కేంద్ర బలగంతో బందో బస్తు ఉందన్నారు. అదనంగా మూడు కేంద్ర బలగాలు జిల్లాకు వస్తున్నాయని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ప్రశాంతంగా సజావుగా జరుగుటకు అందరూ సహకరించారని ఆయన పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అరెస్టు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ప్రత్యేక మార్గాలు

కౌంటింగ్ కేంద్రం వద్దకు వచ్చే సిబ్బందికి, ఎన్నికల ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. సూచికలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీసు సిబ్బంది మార్గనిర్దేశం చేస్తారని వాటిని అనుసరించాలని ఆయన పేర్కొన్నారు.

మొదటి ఫలితం పార్వతీపురం దే

జిల్లాలో మొదటి ఫలితం పార్వతీపురం నియోజకవర్గం దే అని అంచనా వేస్తున్నామని చెప్పారు.

కౌంటింగ్ వేల అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఏజెంట్లు సంయమానం పాటించి ప్రశాంత వాతావరణంలో తుది దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలని ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షరోన్, పాలకొండ డిఎస్పీ జి.వి. కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

సేవలతోనే సంతృప్తి..

- కుమారుడు కిరీటి బాబు పుట్టిన రోజు వేడుకలో కంచర్ల అచ్యుత రావు

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు చిన్న కుమారుడు కిరీటి బాబు పుట్టిన రోజు వేడుకలు సోమవారం సిరిపురం వుడా బాలల థియేటర్ లో అంగ రంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి లభిస్తుందని ఆయన అన్నారు. యువకులకు క్రీడల్లో ప్రోత్సాహం కోసం క్రికెట్ టోర్నమెంట్లు కూడా నిర్వహిస్తున్నాం అన్నారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు నిరంతరం కొనసాగుతాయి అని పేర్కొన్నారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వేలాది మంది ప్రజలకు పలు రూపాల్లో సేవలు అందిస్తున్నామన్నారు. విశాఖలోని పలు ప్రాంతాలతో పాటు, తూర్పు నియోజక వర్గంలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా 2001 నుంచి సాయిరాం సేవా సమితి ద్వారా పేదలకు నిత్యావసరాలు అందజేస్తున్నారు. అలాగే, ఉగాది పురస్కారాలు పేరిట సినిమా, నాటక, టెలివిజన్ కళా కారులకు అవార్డులు ప్రదానం చేస్తున్నామన్నా రు. ఇక ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ బ్యానర్లో ఉపేంద్ర గాడి అడ్డా సహో ఆరు సినిమాలు తీస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం ఆయన కుమారుడు కిరీటి బాబు చేత కేకు కట్ చేయించి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు ప్రముఖులు, కళాకారులు కిరీటి బాబుకి పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపారు. అంతకు ముందు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల కుమారుడు , సినిమా హీరో ఉపేంద్ర బాబు, టిడిపి నేత దాడి సత్యనారాయణ, డైరెక్టర్ యాద్ కుమార్, సింహా చలం దేవస్థానం ధర్మ కర్త గంట్ల శ్రీను బాబు, తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బొట్టా నాగేశ్వర రావు డొనాల్డ్ డ క్ షో తో అలరించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఈసీ నిబంధనలు తు.చ. పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

విధులు నిర్వర్తించాలని సూచించారు. పార్లమెంటు స్థానానికి పోలైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో సోమవారం ప్రత్యక్ష శిక్షణ శిబిరం నిర్వహించారు. బ్యాలెట్ ఓట్లను విభజించుట, లెక్కించుట, నివేదికలు తయారు చేయుట తదితర అంశాలపై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ అవగాహన కల్పించారు. వాలిడ్, ఇన్వాలిడ్ ఓట్లను విభజించిన తర్వాత అనుసరించాల్సిన పద్ధతులు, విధివిధానాల గురించి వివరించారు. ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ పరిశీలకులు, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ తో కలిసి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై లెక్కింపు విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆ మేరకు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని చెప్పారు. సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించాలన్నారు. విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ విధిగా ఐడీ కార్డులు ధరించాలని, మొబైల్ ఫోన్లను తీసుకురావద్దని సూచించారు. నిర్ణీత సమయానికి కేంద్రానికి చ

హై స్కూల్ ప్లస్‌లో ఇంటర్ విద్యార్థులకు తరగతుల బోధిస్తున్న ఉపాధ్యాయులు

రామభద్రపురం, జూన్ 3, మేజర్‌న్యూస్: ఈరోజు ఎంపీసీ విద్యార్థులకు లాంఛనంగా గణితం, తెలుగు పాఠ్యాంశాలను ఇంటర్ స్థాయిలో బోధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె. కామేశ్వరరావు తెలియజేశారు. ఈ ప్రారంభ తరగతిలో గణితాన్నిఎం నాగభూష ణరావు, తెలుగును కె దాలి నాయుడు, సిహెచ్.వెంకట్ ప్రారంభించారు. అలాగే డ్రైవ్ లో కూడా పాల్గొనడానికి ప్రభాకర్ రావు మాస్టర్,మతి పి. గంగమ్మలు పాఠశాలకు వచ్చి విద్యార్థులందరికీ సమాచారం తెలియజేస్తూ డ్రైవ్ కొనసాగిం చారు. ఇంటర్ విద్యార్థులకు పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు జాబితా ను ప్రధానోపాధ్యాయులు రూపొందించి వారికి తెలియజేశారు.

10 నుంచి ఆర్టీసీలో డ్రైవింగ్ శిక్షణ

శ్రీకాకుళం, జూన్ 3, మేజర్ న్యూస్: ఏపీఎస్‌ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శ్రీకా కుళం నందు 16 వ బ్యాచ్‌ను ఈ నెల 10 నుంచి ప్రారం భిస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఏ. విజయ కుమార్ ఒక ప్రకటనలో తెలియ జేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు 15 బ్యాచ్ లు పూర్తి చేసుకున్నామని, శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి కూడా సర్టిఫికెట్ తో పాటు, హెవీ లైసెన్సులు అందజేశామని, మారుతున్న డ్రైవింగ్ విధానాలకు అనుగుణంగా, మంచి అనుభవం కలిగిన డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లతో, ఆర్టీసీలో హెవీ డ్రైవింగ్ నందు అత్యున్నతమైన విలువలతో కూడినటువంటి,డ్రైవింగ్ నేర్పించడం జరుగుతుందని ఆర్టీసీలో శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి,ఆర్టీసీ తో పాటు మిగతా ప్రభుత్వ శాఖల లో కూడా, మంచి డ్రైవర్ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని,ప్రతి ఒక్కరు ఈ యొ క్క అవకాశాన్ని వినియోగించుకోవాలని,ప్రతి బ్యాచ్ కు 16 మంది మాత్రమే ఉం టారని, లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారం దరూ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని,40 రోజులు శిక్షణ తోపాటు మెకానికల్ వర్క్, విడిభాగాలు,యోగ, వ్యక్తిత్వ వికాసం, రోడ్డు ట్రాఫిక్ రూల్స్, మొదలగు అన్నింటి మీద కూడా శిక్షణ ఇవ్వబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, ఫీజు,ఇతర వివరాలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరినారు 9963091999, 73829 23293.

వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఆటల పోటీలు

పాయకరావుపేట, జూన్ 3, మేజర్‌న్యూస్: పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాల ఇన్చార్జ్ అధికారి వామాల లక్ష్మణరావు తెలిపారు.అలాగే భగవద్గీత శ్లోకాలు, స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు.వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 20 మంది విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- 120 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు
- 40 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక

దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్: దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మంది కంటి రోగులను పరీక్ష చేయగా 40 మందికి కంటి ఆపరేషన్ ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం, కంటి పై పొర చికిత్స కోసం, కంటి నీటి కాసుల చికిత్స కోసం, కంటి రెప్పలా చికిత్స కోసం, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం ప్రత్యేకంగా ప్రముఖ డాక్టర్లు (స్పెషలిస్టులు)వచ్చి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి పిహెచ్సి వైద్యాధికారులు ఈ. పూజ్య మేఘన, వనజ, భవాని, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ హరిచందన, క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్, నర్సింగ్ స్టాఫ్ దేవి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి చేయూత..

విజయనగరం టౌన్, జూన్ 3, మేజర్‌న్యూస్: 10వ తరగతి పరీక్షలలో 93 శాతం మార్కులు సాధించిన విద్యార్థినికి ఇంటర్ చదువుకునేందుకు ' జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్' ఆర్థిక సహాయం చేసారు. సోమవారం స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన కాసం భవ్యశ్రీ కు ఇంటర్ కాలేజి ఫీజు నిమిత్తం రూ 30 వేలు చెల్లించినట్లు సంఘం అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ తెలియజేసారు. గ్రూప్ సభ్యుల సహాయ సహకారాలుతో సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యదర్శి డిమ్స్ రాజు మాట్లాడుతూ ముఖ్యంగా విద్య,వైద్యం,వివాహం కార్యక్రమాలకు గ్రూప్ ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సముద్రాల నాగరాజు, పెంటపాటి కామరాజు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహనతో ఉండాలి

శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్: ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు అనుసరించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా కౌంటింగ్ పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బ్యాలెట్ లెక్కింపుపై సంబంధిత అధికారులకు ఏవిధమైన అవగాహన వుందో తెలుసుకునేందుకు వారి వద్దకు వెళ్లి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి, వారు వెలిబుచ్చిన పలు అంశాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ ద్వారా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు సంబంధించిన అంశాలను క్షుణంగా తెలుసుకొని జూన్ 4వ తేదీన కౌంటింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియలో ఫారం-13సి, ఫారం-13ఎ, ఫారం-13బి లకు సంబంధించిన అంశాలను పేర్కొన్నారు. వాటిపై సంపూర్ణ అవగాహన కలిగియుండాలన్నారు. అలాగే సర్వీస్ ఓటర్లకు సంబంధించి బ్యాలెట్ల లెక్కింపులో పూర్తి జాగ్రత్త వహించి మార్గదర్శకాలకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. ఎలాంటి సొంత అలోచనలకు తావివ్వకుండా ఎన్నికల నిబంధనలను విధిగా పాటించి ఓట్లలెక్కింపు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.గణపతి రావు, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ఠ భద్రత

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక
- కౌంటింగ్ నిర్వహణ చేపట్టే కేంద్రాల వద్ద భద్రత విధుల్లో నిర్లక్ష్యం వద్దు

విజయనగరం క్రైమ్, జూన్ 3, మేజర్‌న్యూస్: కౌంటింగ్ కేంద్రాలోనికి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, గుర్తింపు కార్డు పరిశీలన చేసిన తరువాతనే అనుమతించాలన్నారు. మొబైల్ ఫోన్స్, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలోకి అనుమతి లేదన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయాంచాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు విధులు నిర్వర్తించాలన్నారు. 144సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండకుండా చూడాలన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతులు లేవన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా, అప్రమత్తతో విధులు నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, దిశానిర్దేశం చేశారు. అనంతరం, జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, కౌంటింగ్ చేపట్టే లెండి, జే.ఎన్.టి.యు. ఇంజనీరింగ్ కేంద్రాలను సందర్శించి, అధికారులు, సిబ్బందికి కేటాయించిన ప్రాంతాల్లో వారు నిర్వహించాల్సిన విధులు, చేపట్టకూడని పనుల పట్ల అవగాన కల్పించారు.

పోస్టల్ బాలెట్ లెక్కింపులో నిబంధనలు పక్కాగా పాటించాలి

- వోటింగ్ సీక్రసి వెల్లడి కాకూడదు
- విజయనగరం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి

విజయనగరం బ్యూరో, జూన్ 3, మేజర్‌న్యూస్: విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం కు సంబంధించిన పోస్టల్ బాలెట్ లెక్కింపు లెండి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని, ఈ ప్రక్రియ మొత్తం సి సి టివి ల కవరేజ్ , వీడియోగ్రఫి చేయడం జరుగుతుందని విజయనగరం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లు వారికీ కేటాయించిన స్థానాలలో కూర్చొని పరిశీలించడం తప్ప లెక్కింపుకు సంబంధించిన ఎలాంటి పనుల్లో పాల్గొనకూడదని స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరం లో పార్లమెంట్ పోస్టల్ బాలెట్ లెక్కింపు సిబ్బందికి అవగాహనా కార్యక్రమాన్ని ఆర్.ఓ నాగలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెక్కింపు పూర్తి అయ్యేవరకు సిబ్బంది ఎవ్వరూ కూడా పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఎలాంటి సంభాషణలు జరపకూడదని, విరామానికి వెళ్ళినా తిరిగి మాట్లాడకుండా రావాలని, ఎన్నికల కోడ్ 6 వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది , ఏజెంట్ లు, అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాల వద్దకు తీసురాకూడదని తెలిపారు. ఏజెంట్ లు కూర్చునే కుర్చీల పై జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థుల కు చెందిన ఏజెంట్లకు ప్రతి టేబుల్ వద్ద వరుస క్రమం లో సీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వారికీ కేటాయించిన సీట్లలోనే కూర్చోవాలని తెలిపారు. కౌంటింగ్ హాల్ వద్దకు వచ్చే ప్రతి ఒక్కరికి ఫోటో ఐడెంటిటీ తప్పనిసరి అని, లేకుంటే అనుమతించబడరని స్పష్టం చేసారు. ఫోన్ లను లోపలి అనుమతించారు కావునా ఎవ్వరితోను కాంటాక్ట్ చేయడం ఉండదు కావునా సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై వారికీ కేటాయించిన టేబుల్ వద్ద 7 గంటలకే అందుబాటు లో ఉండాలని సూచించారు. పోస్టల్ బాలెట్ లో ఓటు వేసిన వారి వివరాలను బయటకు వెల్లడి కాకుండా చూడ వలసిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు. పోస్టల్ బాలెట్ కు సంబంధించి గజెటెడ్ సంతకం ఉంటె సరిపోతుందని, పేరు, డిజిగ్నేషణ్ అవసరం లేదని, అయితే ఈటిపిబీస్ పై మాత్రం తప్పనిసరిగా డిజిగ్నేషణ్ , స్టాంప్ ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు వేగంగా, ఖచ్చితంగా నిబంధనల ప్రకారంగా ఆలస్యం కాకుండా జరగాలని తెలిపారు. ఈ సమావేశం లో ఏ.ఆర్.ఓ సుమబాల, మెప్మ పి డి సుధాకర్, పోస్టల్ బాలెట్ ఇంచార్జ్ సందీప్ తదతరులు పాల్గొన్నారు.

అన్ని జాగర్తలతో ఓట్ల లెక్కింపు నిర్వహించాలి

బొబ్బిలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సాయి శ్రీ

బొబ్బిలి, జూన్ 3, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియఅన్ని జాగర్తలు తీసుకుంటూ ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని బొబ్బిలి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి సాయి శ్రీ కౌంటింగ్ సిబ్బందికి తెలియచేసారు. మంగళవారం విజయనగరం జె ఎన్ టి యు లో నిర్వహించనున్న బొబ్బిలి అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు నిర్వహించే సిబ్బందికి చివర విడత శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం విజయనగరం ఎన్జీవో హోమ్ లో నిర్వహించారు మాస్టర్ ట్రైనీలు జె సి రాజు, సిహెచ్ వి ప్రవీణ్ కుమార్ కౌంటింగ్ సిబ్బందికి వివిధ అంశాలపై పోస్టల్ బాలట్, సర్వీస్ పోస్టల్ బ్యాలెట్, లెక్కింపు ,కంట్రోల్ యూనిట్ ద్వారా ఓట్ల లెక్కింపు అనుసరించాల్సిన విధి విధానాలు, వి వి పి ఏ టి స్లిప్పుల లెక్కింపు, ఓట్ల లెక్కింపు అనంతరం కంట్రోల్ యూనిట్ ని సీల్ చేసే విధానం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్, వీడియో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి సాయి శ్రీ మాట్లాడుతూ సిబ్బంది కౌంటింగ్ కేంద్రానికి 6 గంటలకే చేరుకోవాలన్నారు. అలాగే ఐడి కార్డ్ ను తప్పని సరిగా ధరించాలన్నారు. ఎవరికి కేటాయించిన టేబుల్ వద్ద వారు కూర్చోవాలి కౌంటింగ్ హాలులో క్రమ శిక్షణ పాటిస్తూ ఎలాంటి వివాదాలకు, సమస్యలకు వీలు లేకుండా ప్రశాంతం గా సిబ్బంది కౌంటింగ్ నిర్వహించాలన్నారు. ఏదైనా విషయంలో సందేహం కలిగితే వెంటనే ఏ అర్ ఓ లేదా అర్ ఓ ను సంప్రదించాలరు.కౌంటింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ హాల్ ను వదలి బయటకు వెళ్లకూడదని కౌంటింగ్ అయ్యేంత వరకు ఉండి ఆర్వో అనుమతితోనే కౌంటింగ్ కేంద్రాన్ని వదలాలని సూచించారు. చరవాణిలు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ అర్ ఓ లు త్రినాథరావు నాయుడు, రాజ్య లక్ష్మీ, రాజా రావు, సులోచనా రాణి, హెచ్ డి టి రెడ్డి సాయి కృష్ణ, డి టి లు చిన్నా రావు, సుబ్బారావు లు కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగులు పడి పటువర్ధనంలో 8 గొర్రెలుమృతి

వంగర, జూన్ 3, మేజర్‌న్యూస్ :మండలంలో పిడుగులు పాటుకు పటువర్ధనం గ్రామానికి చెందిన చిన్నగంగులకు సంబందించిన 8 గొర్రెలు అక్కడ కక్కడే మరణించాయి. ఆదివారం నాడు రాత్రి మండలంలో పిడుగులు తోపడిన వర్షానికి సుమారుగా లక్షలు విలువ చేసే గొర్రెలు మరణించటం తో చిన్న గంగులు కుటుంబం బోరున విలపించింది.మరణించిన గొర్రెలు వల్లతమ బతుకులు రోడ్డున పడ్డాయని తీవ్ర ఆందోనవ్యక్తం చేస్తున్నారు.తమకు జరిగిన ఈ నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెలయజమాని చిన్న గంగులుకోరారు. మృతిచెందిన గొర్రెలను సోమవారం ఉదయం వెటర్నరీ బాగింపేట సచివాలయ వెటనరీ అసిస్టెంట్ పరిశీలించారు. ఈ విషయాన్ని వెటనరీ జిల్లా అధికారులుకు నివేదించినున్నట్లు వారు వివరించారు. అంతే కాకుండాపలు గ్రామాల్లో పిడుగు పాట్లు కు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు, ఇన్సులేటర్ లు పాడై,విద్యుత్తు వైర్లు తెగి పాడయ్యాయి. దీంతో మండలంలో విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలో మెట్ట మగ్గూరు గ్రామం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మీద పిడుగు పడి ట్రాన్స్ ఫార్మర్ పాడైంది. అంతే కాకుండా ఓనెఅగ్రహారం ట్రాన్స్ఫార్మర్ నుండి ప్రధాన వైరులు పిడుగులు పాటుకు తెగిపోయాయి.అంతేకాకుండా మండ లంలో కింజంగిసబ్ స్టేషన్ కు సంబంధించి ఇన్సు లీటర్లు పాడయ్యాయి. అదేవిధంగా పాలకొండ నుంచి నవగాం సబ్ స్టేషన్, ఆ సబ్ స్టేషన్ నుండి వంగర కు రావలసిన ప్రధాన విద్యుత్తై లైన్లు మీదనున్న ఇన్సులేటర్లు పగిలి పోవటం వల్ల ప్రధాన విద్యుత్ లైన్లు తెగి పడటం తదితర కారణాలతో విద్యుత్ కు తీవ్ర అంతరాయం కలిగింది. సోమవారం నాడు ఇన్సులేట ర్లు కొత్తగా వేయటం, తెగిన విద్యుత్ లైన్లుకు మర మ్మతులు విద్యుత్అధికారులు చేస్తున్నారు. గతరాత్రి పిడుగులు, మెరుపులు, ఉరుములుతో భారీవర్షం కురిసిన విషయంతెలిసిందే. పిడుగులు, మెరుపులు,ఉరుములుతో భారీవర్షం కురిసిన విషయంతెలిసిందే. పిడుగులు, మెరుపులు,ఉరుములు వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది.అంతే కాకుండా ప్రజలను పిడుగులు హడలెత్తించాయి.

రానున్న రోజుల్లో మీరే.. కీలకం :డిఎంఓ

పార్వతిపురం రూరల్, జూన్ 3, మేజర్‌న్యూస్: రానున్న వర్షాకాల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో ప్రజలకు జ్వర లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా తక్షణమే రక్త నమూనాలు సేకరించాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్ మోహన్ రావు సూచించారు. సోమవారం ల్యాబ్ టెక్నీషియన్ లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రుల్లో మరియు క్షేత్ర స్థాయిలో జ్వర లక్షణాలున్న వారికి సేకరించిన రక్త పూతల స్లైడ్స్ ను సత్వరమే పరీక్షలు జరిపి జ్వర నిర్ధారణ చేయాలని, మలేరియా గా గుర్తించినట్లయితే వెంటనే చికిత్స అందజేయాలన్నారు. ఆరంభంలోనే నిర్ధారణ చేసి ప్రాథమికంగా మందులు అందజేయడం వల్ల జ్వర తీవ్రతను అరికట్టడమే గాక,ఉన్నత ఆసుపత్రులకు వెళ్ళే ప్రయాస భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. మలేరియా గుర్తించిన పరిధిలో వ్యక్తుల నుండి సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది సామూహిక మలేరియా నిర్ధారణ పరీక్షలు(మాస్ కాంటాక్ట్) జరపాలని వారి నుండి సేకరించిన రక్త పూతలను ల్యాబ్ లో సకాలంలో పరీక్షలు జరిపి వెంటనే ఫలితాలు వెల్లడించాలన్నారు. ఎంఎఫ్7, ఎం4, ఎం3 రికార్డుల్లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. యాక్టివ్, పాసివ్ టెస్ట్ ల లక్ష్యాన్ని ప్రతీ ఒక్కరూ అదిగమించాలన్నారు. మలేరియా నిర్ధారణకు మైక్రోస్కోప్ పరీక్షా విధానాన్ని అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మలేరియా,డెంగ్యూ కేసుల వివరాలు ఐహెచ్ఐపి లో ఆన్లైన్ తప్పనిసరి అని తెలిపారు. ల్యాబ్ టెక్నీషయన్లు సమయానికి విధుల్లో ఉండాలని,రానున్న సీజన్ లో చాలా కీలకమని,జ్వర నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో జాప్యం వహిస్తే తగు చర్యలుంటాయన్నారు. ఈ సమావేశంలో ఏఎంఓ సూర్యనారాయణ, ఈఓ నాగేంద్ర, సిబ్బంది అప్పన్న తదితరులు అన్నారు.

కౌంటింగ్‌కు పటిష్ఠ భద్రతలు

పార్వతీపురం, జూన్ 3, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కీలక ఘట్టం లెక్కింపు ప్రక్రియలో పోలీస్ అధికారులు సిబ్బంది ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సమన్వయ తో సమర్థవంతంగా నిర్వహించి పారదర్శకతకు మారుపేరుగా నిలవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దిశా నిర్దేశం చేశారు. సోమవారం సిబ్బందికి కౌంటింగ్ నిర్వహణ సమయంలో చేపట్టాల్సిన భద్రతాపరమైన చర్యలపై పలు సూచనలు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం,ఉల్లిభద్ర గ్రామంలో గల ఉద్యానవన కళాశాల ప్రాంగణంలో రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద,పరిసర ప్రాంతాలలో విధులు నిర్వహించనున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి కౌంటింగ్ బందోబస్తు విధి విధానాలపై (బ్రీఫింగ్) దిశా నిర్దేశాలు తెలిపారు. కౌంటింగ్ సెంటర్ లోపలికి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, గుర్తింపు కార్డు పరిశీలన అనంతరం అనుమతించాలన్నారు.మొబైల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని, కేటాయించిన ప్రదేశాలలో వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయించాలని, ఏటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని, 144సెక్షన్, 30 యాక్ట్ అమలలో ఉన్నందున 4గురు కంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండకుండా చూడాలని, విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా,అప్రమత్తతో విధులు నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి అంశాలపై దిశా నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, పార్వతీపురం ఏఎస్పీ సునీల్ షరోన్, ఐపిఎస్, పాలకొండ డిఎస్పీ జి.వి. కృష్ణా రావు, దిశా డిఎస్పీ ఎస్.ఆర్.హర్షిత, ఎస్సి ఎస్టీ సెల్ డిఎస్పీ మురళీధర్, ఏఆర్ డిఎస్పీ వెంకట అప్పారావు, జిల్లా సిఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథలయ విజ్ఞాన వేసవి శిభరాలు

అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్: పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి తగిన శిక్షణ ఇస్తే జీవితంలో అభివృద్ధి సాధిస్తారని అలాంటి సృజనాత్మకత ప్రక్రియలో క్రాఫ్ట వర్క్ ఒకటని ప్రముఖ క్రాఫ్ట్ ట్రైనర్ శ్రీమతి కొమాండూరి జ్యోతిర్మయి అన్నారు.ఈ రోజు ఆమె శాఖా గ్రంథాలయం అచ్చుతాపురంలో నిర్వహి స్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలకు పేపర్లుతో క్రాఫ్ట్ వర్క్ చేయించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి దొడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతూ బుధవారం అనగా ఐదో తేదీన స్థానిక గ్రంథాలయంలో మండల పరిధిలోగల పాఠశాల విద్యార్థులకు వ్యాచరచన(ఓటు హక్కు ప్రాధాన్యత) డిబేట్(స్మార్ట్ ఫోన్ పిల్లలపై ప్రభావం) మరియు క్విజ్ కార్యక్రమం నిర్వహించబడునని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం కూడా ఏడో తారీఖున జరుగుతుందని. కావున ఔత్సాహిక విద్యార్థులు బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక శాఖ గ్రంథాలయానికి విచ్చేసి ఈ పోటీల్లో పాల్గొంటారని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారిశెట్టి వెంకట అప్పారావు, అచ్యుత స్కూలు ఉపాధ్యాయురాలు మాధవి పాల్గొన్నారు.

అల్లర్లకు పాలుబడతే కటినచర్యలు తప్పవు
డీఎస్పీ సత్యనారాయణ

అచ్యుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్: మంగళవారం జరిగే కౌంటింగ్ సమయం లో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్య లు తీసుకుంటామని పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం వారి గురించి తమ బందుమిత్రులను దూరంచేసుకోవద్దని కౌంటింగ్ జరిగిన ప్రాంతానికి అధికారులు నుంచి ప్రత్యేక అనుమతులు పొందిన వారికే అనుమతిస్తామని, అందువల్ల ఇతరులెవరూ ఆ ప్రాంతాలకు రావద్దన్నారు. కౌంటింగ్ ఏజెంట్లుగా అనుమతి పొందిన వారు మద్యం విక్రయించి రాకూడదన్నారు. సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్, పెన్ను, కాగితాలను కూడా అనుమతించమన్నారు. భావోద్రేకాలకు లోనుకావద్దని ఫలితాలు వెలువడిన తర్వాతా కూడా ర్యాలీలు, బాణా సంచాకాల్చటాన్ని నిషేదించామన్నారు. ఎవరైనా బాణాసంచా కాలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పొరపాటున పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే జీవితాంతం బాద దాల్సివస్తుందని హెచ్చరించారు. నా

రావికమతం స్టేషన్ పరిధిలో 4 పోలీస్ పీకేట్‌లు

రావికమతం, జూన్ 3, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అల్లర్లకు అవకాశం ఉన్న నాలుగు గ్రామాల్లో పోలీస్ పీకేట్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో గొంప, చిన పాచిల, మేడివాడ, తట్టంబంధ లలో పోలీస్ పీకేట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఒకొక దానిలో ఇద్దరు సిబ్బంది నియమించామని చెప్పారు. స్వాగతం మండల కేంద్రంలో తన నేతృత్వంలో మొబైల్ టీం పనిచేస్తుందని వివరించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా రాజకీయ పార్టీలు ఎటువంటి బాణాసంచా కాల్చరాదని, ఊరేగింపులు కూడ పూర్తిగా నిషేధించమన్నారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవివిజ్ఞాన శిబిరం

- శాఖ గ్రంథాల నిర్వహకులు మధుసూదనరావు

- విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహణ

గరుగుబిల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమం కొనసాగుతోంది. ఈకార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈమేరకు ఉయ్ లవ్ రీడింగ్ లో భాగముగా సోమవారం క్విజ్ పోటీలను నిర్వహించారు. అదేవిధంగా దుర్యోధునుని జీవిత చరిత్రను విద్యార్థులకు చదివి వినిపించారు. క్రీడాపోటీల్లో భాగంగా చదరంగం, క్యారంబో ర్డు తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈసందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

సీఐ టీవీ తిరుపతిరావు

అనందపురం, జూన్ 3, మేజర్‌న్యూస్: 2024 సంవత్సరం సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ నేడు ఉదయం 8 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా ఎక్కడైనా గుంపులు గుంపులుగా ఉండొద్దని కొట్లాటలకు గొడవలకు దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని అతిక్రమిస్తే వీలైతే రౌడీ షీటర్ నమోదు చేస్తామని అలాగే ఎన్నికల విజయోత్సవ ర్యాలీలు మొదలగు వాటికి అనుమతి లేదని ఎవరైనా అలాంటి కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కావున ప్రజలందరూ ఎన్నికలవేళ సహకరించినట్లు కౌంటింగ్ ప్రక్రియ ,ముగిసిన వరకు పోలీసులకు సహకరించాలని కోరారు.

నర్సీపట్నంలో ఉరుములతో కూడిన భారీవర్షం

కాపు వీధిలో పిడుగు పడటంతో కూలిన పిల్లర్

నర్సీపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: నర్సీపట్నంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో, ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. 125 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని రాష్ట్ర విపత్తుల సంస్థ తెలిపింది. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పలుచోట్ల పిడుగులు పడినట్లు సమాచారం. మున్సిపాలిటీలోని కాపు వీధిలో తెలకుల నూకరాజు ఇంటిపై పిడుగు పడటంతో డాబాపై పిల్లర్ ధ్వంసమైంది. పిడుగుపాటుకు ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయినప్పటికీ ఎవరికీ ప్రాణహాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నర్సీపట్నంలో ఇంత భారీ ఎత్తున వర్షపాతం నమోదు కావడం గతంలో ఎన్నడూ చూడలేదని పలువురు అంటున్నారు.

బెంగళూరు ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ హాస్టల్‌కు నక్కపల్లి హాకీ క్రీడాకారుడు

నక్కపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్: నక్కపల్లి మండల కేంద్రం లో బియస్ హాకీ క్లబ్ కు చెందిన కొల్నాటి వెంకటేష్ బెంగళూరు ఆర్మీ ఎమ్,ఈ,జి బాయ్స్ స్పోర్ట్స్ హాస్టల్ కు ఎంపిక అయినట్టు క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఓపెన్ సెలక్షన్స్, ఎడ్యూకేషన్స్ ఆఫ్ యంగ్ ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ ఎమ్.ఈ.జి సెంటర్ బెంగళూరు నందు గత ఫిబ్రవరి 5 నుండి 8వరకు కేంద్రీయ విద్యాలయ స్పోర్ట్స్ గ్రౌండ్ లో జరిగిన సెలక్షన్స్ లో వెంకటేష్ ప్రతిభ కనబర్చడం తో ఆర్మీ బాయ్స్ హాస్టల్ కు ఎంపిక అయినట్టు తెలిపారు. వెంకటేష్ కు భోజన వసతి,చదువుతో తో పాటు ప్రత్యేకంగా శిక్షణ ఉచితంగా ఇస్తారు అని అన్నారు.ఈనెల 4న వెంకటేష్ రిపోర్టింగ్ ఇస్తాడు అని అన్నారు.ఈ ఎంపిక పట్ల అధ్యక్షులు చిన్న అప్పారావు, కోచ్ రాంబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ. సీనియర్ క్రీడాకారుడు గాజుల రామచంద్ర రావు, రజిత్, నానాజీ. రమణ, శ్రీను. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

గెడ్డలు మూసివేతతో ప్రజాజీవనానికి ముప్పు

టీడీపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: భీమిలి తీరప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గెడ్డలను కొంతమంది వ్యక్తులు మూసివేసి పక్కా నిర్మాణాలు చేపట్టడంతో ప్రజాజీవనానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. సర్వే నెంబర్ 1522 నెంబర్ గల సర్వేలో ఉన్న సహజసిద్ధమైన గెడ్డలను మూసివేయడం వలన వర్షం నీరు సముద్రంలో కలిసే అవకాశం లేక తీవ్రమైన ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. అదేవిధంగా తీరం వెంబడి ఉన్న ఇసుకతెన్నులను కూడా సదునుచేస్తున్నారని, దీనివలన సముద్రం ముందుకు సొచ్చుకొని వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇదే జరిగితే ప్రజాజీవనానికి ఎంత ప్రమాదం ఏర్పడుతుందో అధికారులు గ్రహించాలని అన్నారు. ప్రకృతికి విఘాతం కలిగించేలా చేస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు ఉండటం దేనికి సంకేతమని అన్నారు. ప్రజా భాగోగులతో అధికారులకు సంబంధం లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా భారీ వర్షాలు కారణంగా గెడ్డలనుండి సముద్రంలో కలిసే నీటికి అడ్డుకట్ట లేకుండా చూడాలని, అలాకాని యెడల జనజీవనం అస్తవ్యస్థం అయ్యే ప్రమాదం ఉందని దీనికి అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. కొన్ని వందల సంవత్సరాలనుండి సహజసిద్ధంగా ఉన్న గెడ్డలను మూసివేయడం వెనుక అధికారుల పాత్ర ఉందనే అనుమానం వస్తుందని అన్నారు. మండల స్థాయి అధికారుల దగ్గర నుండి జిల్లా స్థాయి అధికారులు అందరూ ఈ త్రోవలోనే తరచూ ప్రయాణం చేస్తున్నా మీకు ఈ ఆక్రమణలు కనబడలేదా? అని అన్నారు. రాష్ట్రంలో మొదటి మున్సిపాలిటీగా దేశంలో రెండవ మున్సిపాలిటీగా ఉండే భీమిలికి ఎంతో చరిత్ర ఉందని, ఎంత పెద్ద భారీ వర్షాలు పడినా ఇంతవరకు జనజీవనానికి ఎటువంటి అవాంతరం ఏర్పడలేదని అన్నారు. కానీ ఇప్పుడు చూస్తున్న పరిస్థితుల్లో గెడ్డలను మూసివేస్తే ఎంత ప్రమాదం సంభవిస్తుందో అదికారులు గ్రహించలేకపోవడం దారుణమని అన్నారు. ఏది జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గంటా నూకరాజు అన్నారు.

వైసీపీ గెలుపుకై ప్రత్యేక పూజలు

అమ్మవారి కటాక్షం కోసం పార్టీ శ్రేణులు అభిమానం

అనకాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలని, పేదల పక్షపాతి అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎంగా రావాలని అనకాపల్లి శాసనసభ అభ్యర్థి మలసాల భరత కుమార్ ఘన విజయాన్ని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ కే ఎం నాయుడు, విల్లూరి సంతోష్ అధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మ వారి దేవస్థానంలో అమ్మవారి పాదాల వద్ద సోమవారం 228 కొబ్బరికాయలు సమర్పించుకున్నారు. తదనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు శ్రీధరాల మనోజ్, జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మున్నూరు శ్రీనివాసరావు, శ్రీ నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ ఆడారి ఉమా శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దాడి నారాయణరావు, శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం డైరెక్టర్ పెంటకోట అప్పలనాయుడు, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ రాయవరపు జోగి రాజు, నడిగట్ల మధు, దొడ్డి హరిబాబు, ఆవుభట్ల మల్లేష్ మద్దాల సురేష్ , సూరిశెట్టి రవి వాసుపల్లి తాతీయులు ఆల్ మహాలక్ష్మి నాయుడు కాండ్రేగుల రాము, కాండ్రేగుల శ్యామ్, కాండ్రేగుల తులసి, కొణతాల గోవిందు, కొంకి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన వైవి సుబ్బారెడ్డి



అక్కయ్యపాలెం, జూన్ 3, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లతో రాజ్యసభ సభ్యులు,ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాలయ్య శాస్త్రి లేఔట్ లోని ఉత్తర నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క ఏజెంటు అభ్యర్థిని డిక్లర్ చేసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మనకు సంబంధించిన ఓటు పొరపాటున వేరే వాళ్ళ దగ్గరికి వెళ్లిన తక్షణమే రాతపూర్వకంగా ఆర్ఓ కి లెటర్ ఇవ్వాలని సూచించారు. ఉదయం 6 గంటలకు అంతా పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు విషయంలో ఎప్పుడు కూడా లోకల్ గా ఉండే సర్వేలో చూసుకోవాలని అన్నారు. అత్యధిక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వేశారని, దేవుడు ఆశీస్సులు, ప్రజల దీవెనలతో మన నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ,వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎస్ ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్ రెడ్డి ,సత్తి నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

డయేరియా, డీహైడ్రేషన్ నుంచి 'ఓఆర్ఎస్'తో ఉపశమనం

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: డయేరియా, డీహైడ్రేషన్ నుంచి 'ఓఆర్ఎస్'తో ఉపశమనం లభిస్తుందని లోటస్ చిల్డ్రన్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ జీసీ గోపీచంద్ తెలిపారు. చిన్న పిల్లలలో అతిసారం వేగంగా ద్రవం, ఎలక్ట్రోలైట్‌కు దారి తీస్తుందన్నారు. ఓఆర్ఎస్ ఈ నష్టాలను పునరుద్ధరిస్తుందన్నారు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఓఆర్ఎస్ ప్రభావవంతంగా మాత్రమే కాకుండా సురక్షితంగా కూడా ఉందన్నారు. సరైన మోతాదు కానీ ఉప్పు, చక్కెర మిశ్రమాలు ప్రమాదకరమన్నారు. నీరు, ఎలక్ట్రోలైట్‌ల కచ్చితమైన సమతుల్యత అవసరం అన్నారు. ఇంట్లో తయారు చేసిన అధిక చక్కెర పానీయాలను ఉపయోగించడం వల్ల ఈ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఇది తీవ్రమైన సందర్భాల్లో మరణంతో సహా తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలలో మరణాలకు మూడో ప్రధాన కారణం అతిసారం అన్నారు. ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) ఒక ముఖ్యమైన ఔషధం అయినప్పటికీ, ఇటీవల ఎన్ఎఫ్హెచ్ఎస్ 5 డేటా ప్రకారం.. విరేచనాలతో బాధపడుతున్న పిల్లలలో 60.6 శాతం మాత్రమే ఓఆర్ఎస్ ని వాడుతున్నారని

తేలిందన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ కడిల్స్ తల్లి, శిశు కేంద్రం ముఖ్య నియోనాటాలజిస్ట్, నియోనాటాలజీ (విశాఖపట్నం) విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టెన్నెటి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు డీహైడ్రేషన్ అయినప్పుడు ఓఆర్ఎస్ శక్తిని ఇస్తుందన్నారు. అతిసారం, విరేచనాలకు సరైన ఓఆర్ఎస్ ఎంచుకోవడం చాలా అవసరమన్నారు. ఓఆర్ఎస్, చక్కెర పానీయాల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం కీలకమన్నారు. ఈ పానీయాలు కొన్ని ఎలక్ట్రోలైట్లు, ద్రవాలను తిరిగి నింపగలవన్నారు. వేసవి వేడి సమయంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చక్కెర పానీయాలకు బదులు డబ్ల్యుహెచ్ఓ ఆమోదించిన ఓఆర్ఎస్ ఉపయోగించడం చాలా అవసరమన్నారు. డబ్ల్యుహెచ్ఓ ఆమోదించిన ఓఆర్ఎస్ కొన్ని ఉన్నాయి. ఇవి ప్రోలైట్ ఓఆర్ఎస్, డాక్టర్ మోర్పెన్ ఓఆర్ఎస్, ఓఆర్ఎస్ వాలైట్ తదితర బ్రాండ్‌లు కలవు. ఇవి ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి.

కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశాం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి ప్రతినిధి, జూన్ 3, మేజర్‌న్యూస్: ఈ నెల 04వ తేదీన శంకరం వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ వేదికగా జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు యంత్రాంగం తరపున పటిష్ట ఏర్పాట్లు చేశామని, అధికారులకు, సిబ్బందికి శిక్షణ కూడా అందజేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను వివరించారు. పార్లమెంటు పరిధిలో పోలైన ఓట్లను లెక్కించేందుకు గాను కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అసెంబ్లీల పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు, పోస్టల్ బ్యాలెట్ల నిమిత్తం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని, మూడంచెల భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని చెప్పారు. ప్రతి కేంద్రంలో 14 టేబుళ్ల ద్వారా లెక్కింపు ప్రక్రియ వేగవంతంగా జరిగేందుకు వీలుగా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేశామని, సిబ్బందిని కూడా కేటాయించామని కలెక్టర్ వివరించారు. సిబ్బంది అనుసరించాల్సిన విధానాలపై, కౌంటింగ్ ఏజెంట్లు పాటించాల్సిన నియమాలపై ఇదివరకే తెలియజేశామని చెప్పారు. కౌంటింగ్ ఏజెంట్లు తెల్లకాగితం, పెన్, పెన్సిల్ మాత్రమే తీసుకురావడానికి అనుమతి ఉందని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం లోపల సీసీ కెమెరాలు అమర్చామని, సీటింగ్ అరెంజ్మెంటు కూడా చేశామని చెప్పారు. పార్కింగ్, ఇతర భద్రతాపరమైన చర్యల గురించి కలెక్టర్ వివరించారు.

నగేష్ బాబు ఆడారి సేవలు అమోగం - కేఎన్ఆర్



గాజువాక, జూన్ 3, మేజర్‌న్యూస్: అమెరికా స్నేహితుడు నగేష్ బాబు ఎడారి సేవలో అమోఘమని గాజువాక బిజెపి కన్వీనర్ కర్ణం రెడ్డి నర్సింగరావు అన్నారు. అమెరికా అట్లాంటా నుంచి ఎన్నికల నిమిత్తం విశాఖ వచ్చిన గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు స్నేహితులు జనసేన నాయకులు నగేష్ బాబు ఆడారి తన ఆహ్వానం మేరకు గాజువాక బిజెపి కార్యాలయంనకు, కేఎన్ఆర్ ఇంటికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు. నగేష్ గత ఏడాది అమెరికా పర్యటనకు వెళ్లినపుడు ఎంతగానో సహాయసహకారాలు అందజేసారన్నారు. అమెరికా అట్లాంటాలో హిందూ ఆలయాలకు భారత దేశం నుంచి కొత్తగా వెళ్లిన పలువురు సాఫ్ట్ వేరు ఉద్యోగులకు సహాయం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగ కేఎన్ఆర్ కుటుంబ సమేతంగా నగేష్ ఆడారిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలిపారు. చోడవరం దగ్గర కేజి పేటకు చెందిన నగేష్ ఆడారి ముప్పై ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి కుటుంబ సమేతంగా అట్లాంటాలో స్థిరపడ్డారని తెలిపారు. తాను జన్మించిన గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కేఎన్ఆర్ అన్నారు. కార్యక్రమంలో జ్యోతి ,సాహితి ,చిరు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పికెట్లు పరిశీలించిన డి.ఎస్.పి మల్లేశ్వర రెడ్డి

గాజువాక, జూన్ 3, మేజర్‌న్యూస్: న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్లను తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి వై మల్లేశ్వర రెడ్డి పరిశీలించారు. సోమవారం నాడు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమతా నగర్, నడుపూరు, గంగవరం ,యారాడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీసు పికెట్లను డి.ఎస్.పి వై మల్లేశ్వర రెడ్డి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల ఫలితాల వెలువడే అనంతరం జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు విజయోత్సవ సంబరాలు చేసుకోకూడదన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

టూర్ వెళ్లివచ్చిన గంటాను కలిసిన పద్మనాభం టీడీపీ నాయకులు

పద్మనాభం, జూన్ 3, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు అయిన తరువాత టూర్ వెళ్లివచ్చిన భీమిలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును విశాఖ తన నివాసంలో సోమవారం పద్మనాభం మండల టీడీపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీపీ గోపిబాబు, మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ అధ్యక్షుడు పి.రమణ, చిన్నాపురం మాజీ సర్పంచ్ ఈగల శ్రీరామమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. అయితే ఇటీవల విడుదలైన ఎగ్జిట్ పోల్స్ కూటమికి అనుకూలంగా చెప్పడంతో ముందస్తుగా వారు గంటాకు శుభాకాంక్షలు తెలిపారు.

అందుబాటులోకి మెన్ ఆఫ్ ప్లాటినం క్రికెట్ గేమ్ డే స్టైల్ ప్లే బుక్

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: కొత్త క్రికెట్ సీజన్ సందర్భంగా ఇష్టమైన జట్టుకు మద్దతు తెలుపుతున్న వేళ, తాజా మెన్ ఆఫ్ ప్లాటినం కలెక్షన్ నుండి స్టేట్‌మెంట్ పీస్ లతో గేమ్-డే రూపాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవచ్చని ప్లాటినం కి సంబంధించిన సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత విలువైన అరుదైన లోహాలలో ప్లాటినం ఒకటన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రదేశాలలో మాత్రమే ప్లాటినం లభిస్తుందన్నారు. ఎవరైనా స్టాండ్‌ల నుండి ఉత్సాహంగా జట్టును ప్రోత్సహిస్తున్నా , స్నేహితులతో కలిసి గేమ్‌ని వీక్షించినా లేదా సమీపంలోని స్పోర్ట్స్ బార్‌లో మ్యాచ్‌ని స్క్రీనింగ్‌లో చూసినా, ప్లాటినం ఆభరణాలు వారి బృందానికి అధునాతనతను జోడించగలవన్నారు. సొగసైన చైన్‌లు, బోల్డ్ రిస్ట్‌వేర్ నుండి స్టేట్‌మెంట్ రింగ్‌ల వరకు, ప్లాటినం జ్యువెలరీ పీస్ లు మీ రూపాన్ని ఆధునిక సొగసుతో, అండర్ స్టేటెడ్ ఆకర్షణతో పెంచుతాయన్నారు. మెన్ ఆఫ్ ప్లాటినం నుండి స్టేట్‌మెంట్ పీస్ లతో గేమ్ రోజున ఒక స్టైలిష్ స్టేట్‌మెంట్ చేయాలని, క్రికెట్ పట్ల ఉన్న అభిరుచిని మరియు నిష్కళంకమైన శైలిని ప్రతిబింబిస్తూ మెటల్ యొక్క అరుదైన విలువైనతను ప్రదర్శిస్తుందన్నారు. మెన్ ఆఫ్ ప్లాటినం యొక్క తాజా కలెక్షన్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉందన్నారు. ఈ క్రికెట్ సీజన్‌లో మీకు ఇష్టమైన జట్టుతో మీరు వున్న వేళ, ఖచ్చితంగా మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే కొన్ని స్టేట్‌మెంట్ పీస్ లు ఉన్నాయని, మరిన్ని వివరాలకు మెన్ ఆఫ్ ప్లాటినం వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రంకు ఏజెంట్‌గా కాకుండా అభ్యర్థిగా భావించి వెళ్ళాలి

-ఏజెంట్లకు పిలుపునిచ్చిన ఎం.పీ అభ్యర్థి సీ.ఎం రమేష్

అనకాపల్లి ప్రతినిధి, మే 3, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి ఒక అభ్యర్థిగా ఏజెంట్లు హాజరుకావాలని అనకాపల్లి ఎన్డీఏ కూటమి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు .సోమవారం పట్టణంలో గల లక్ష్మీ సత్య గ్రాండ్ హోటల్ నందు అనకాపల్లి పార్లమెంట్ వ్యాప్తంగా ఉన్నటువంటి కౌంటింగ్ ఏజెంట్స్ కొరకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అనకాపల్లి ఉమ్మడి కూటమి భాజాపా ఎం.పీ అభ్యర్థి సీ.ఎం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రేపు జరగబోయే కౌంటింగ్ కేంద్రం లో ప్రతి కూటమి నాయకుడు ఏజెంట్ గా కాకుండా మిరే అభ్యర్థి గా కౌంటింగ్ కేంద్రం లోకి అడుగుపెట్టాలి అని సూచించారు.మెజార్టీ వస్తుంది అని ఎక్కడ మనం తగ్గవద్దు అని ప్రతి ఒక్కరు సంయమనం, సహనం తో క్రమ శిక్షణకు మారుపేరులా మనము నడుచుకోవాలి అని తగాదలు సృష్టించెందుకు ఎవరు ఎన్ని కుట్రలు చేసిన చిట్టా చివరి వరుకు మనం సైనికులు వలె కౌంటింగ్ కేంద్రంలో ఉందాం అని తెలియజేసారు. ప్రభుత్వ అధికారులు తెలిపినట్టుగానే మనందరం నడుచుకోవాలి అని బ్యాలెట్ వోటింగ్ ప్రక్రియ మరియు ఈవీఎం మరియు వి,వి ప్యాట్ ల లెక్కింపునకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చివరి నిముషాం వరుకు ఏజెంట్ యొక్క భాధ్యతలును ప్రెసెంటేషన్ ద్వారా స్పష్టంగా అర్థమయ్యేరీతిలో తెలియజేసారు.శిక్షణ కార్యక్రమంలో కూటమి నాయకులు దాడి రత్నాకర్, ద్వారాపురెడ్డి పరమేశ్వరరావు ,శ్రీరామ్ మూర్తి , పీ.వీ.ఎ.స్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

(అనకాపల్లి ప్రతినిధి - మేజర్‌న్యూస్)

జిల్లాలో శంకరం ఫ్యూచర్ వరల్డ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం లో మంగళవారం జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు దృశ్యం.

కొత్త రూపు సంతరించుకున్న రహదారి

పూసపాటిరేగ, జూన్ 3, మేజర్‌న్యూస్: మండలంలోని వెంపడంలో నిర్మించిన రహదారి కొత్త రూపు సంతరించుకుంది. పెంపడంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన వారు సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులకు గురయ్యేవారు. సమీపంలో చెప్పి ఉన్నత పాఠశాల కూడా ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు రాకపోకలకు నానా అవస్థలు పడేవారు. పెంపడంలో తాజాగా జరిగిన పైడితల్లి అమ్మవారి పండగ నిర్వహించడంతో అధికారుల స్పందించి నూతన రహదారి నిర్మించడంతో ఇబ్బందులు తొలగినట్లు అయింది. రహదారి నిర్మించడం ఫలితంగా వెంపడంతో పాటు తాళ్ల పేట, కొవ్వాడ, గుంపాం, పూసపాటిరేగ, గొల్లపేట గ్రామాలకు లింక్ రోడ్డు సౌకర్యంగా ఏర్పడడంతో ఇబ్బందులు తొలగినట్లు అయింది.

గ్రామాల్లో 144 సెక్షన్ అమలు

మాడుగుల, జూన్ 3, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని మాడుగుల ఎస్సై పీ.దామోదర్ నాయుడు తెలిపారు. ఒకే చోట గుమిగూడినా, సమావేశాలు పెట్టనా చర్యలు తప్పవన్నారు. ఊరేగింపులు, ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదన్నారు. బాణసంచా కాల్చితే కేసులు నమోదు చేస్తామని, ఎన్నికల కోడ్ ముగిసే వరకు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

మోదమ్మ సేవలో ధర్మశ్రీ

మాడుగుల, జూన్ 3, మేజర్‌న్యూస్: చోడవరం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ సోమవారం మాడుగులలో పర్యటించారు. ముందుగా ఆయన మాడుగుల శ్రీమోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పింఛన్ అందజేత

పాయకరావుపేట, జూన్ 3, మేజర్‌న్యూస్: పాయకరావుపేట పట్టణానికి చెందిన బల్లా నాగమణికి సచివాలయ సిబ్బంది ఆసుపత్రికి వెళ్లి ఈనెల పింఛను అందజేశారు.క్యాన్సర్ పేషెంట్ అయినా నాగమణి రాజమండ్రి స్వతంత్ర ఆస్పత్రిలో ఉన్నారు.పింఛను తీసుకునేందుకు పాయకరావుపేటకు వచ్చే అవకాశం లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఈ.వో చంద్రశేఖర్ ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందించే విధంగా ఏర్పాటు చేశారు. పాయకరావుపేట సచివాలయం 3 ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిఖిలను రాజమండ్రి ఆస్పత్రికి పంపించి పింఛను అందించారు.

విజయం మనదే :బగ్గు రమణమూర్తి

సారవకోట, జూన్ 3, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం లో నేడు జరగబోయే కౌంటింగ్ లో ఉమ్మడి కూటమి గెలవబోతుంది నరసన్నపేట నియోజకవర్గం టీడీపీ పార్టీ మాజీ ఎం ల్ ఏ బగ్గు రమణమూర్తి పార్టీ నాయకులకు కార్యకర్తల కు చూసింశారు పార్టీ కార్యకర్తలు ఎవ్వరు ఆదర్య పడవద్దని ఆయన తెలిపారు కార్యకర్తలు అందరు ఉత్సహం తో ఉండాలని ఆయన తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో

పిల్లలకు ఆటల పోటీలు

తెర్లాం, జూన్ 3, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్య క్రమంలో భాగంగా సోమ వారం పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ పిల్లలు ఆట పాట లు ద్వారా మానసిక ఉల్లాసం ఉత్సాహం కలుగుతాయని అన్నారు. అలాగే వ్యాయామం కూడా జరుగు తుంది అని అన్నారు. పుస్తక పఠనం వల్ల ప్రయోజనాలు వివరించారు. అలాగే ఉపాధ్యాయులు కె.విసు చదువు పట్ల ఆసక్తి కలిగి విజ్ఞానం కోసం గ్రంథాలయానికి పిల్లలు వచ్చి తీరాలని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే పిట్ట కథలు నీతి కథలు హాస్య కథలు పొడుపు కథలు బేతాళ కథలు అన్ని రకాల కథలు చెప్పి పిల్లలను అలరింప జేశారు. కార్య క్రమంలో వారితో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

షిరిడిసాయిబాబా ఆలయంలో ఘనంగా మహారుద్రాభిషేకం

- వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజకార్యక్రమాలు
- పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు

గరుగుబిల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహి స్తున్న 22వ వార్షికోత్సవములో భాగంగా సోమవారం మహా రుద్రాభిషేకం కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకర హారతి,పాలాభి షేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. విగ్నేశ్వరపూజ, శ్రీసాయి అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమం అనంతరం మహా రుద్రాభిషేకం కార్యక్రమమును ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహారుద్రా భిషేకం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 18వఅఖండ సాయి నామ సప్తాహం సందర్భంగా వారంరోజులు పాటు ఓంసాయి శ్రీసాయి జయజయ సాయి నామ సంకీర్తనను విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందంతో పాటు భక్తులు ఆలపిస్తు న్నారు. అదేవిధంగా మూడు, నాలుగు , ఐదవ, తేదీలలో వార్షికోత్సవ పూజలుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో సాయి భిక్షా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. 6వ తేదీన ఉదయం 7 గంటల నుండి శ్రీస్వామివారి మూలవిరాట్ కు క్షీరాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు తోపాటు మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరిం చాలని కోరారు.

బైకు ప్రమాదంలో ఒకరి మృతి మరో యువకుడికి గాయాలు

దుంబ్రిగుడ, జూన్ 3, మేజర్‌న్యూస్: మండలంలోని తూటంగి పంచాయతీ గేదలబంద గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సోమవారం బైకు ప్రమాదానికి గురయ్యారు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు. గేదలబంద గ్రామానికి చెందిన తాంగుల సతీష్ కుమార్ మరో యువకుడు బైకుతో పెదబయలు మండలానికి బయలుదేరారు. పెదబయలు మండలానికి చేరుకునే క్రమంలో ఒడిశా రాష్ట్రం సుడుం గ్రామంలో బైకు అదుపి తప్పింది. బైకులో ప్రయాణిస్తున్న యువకులు చెల్లా చెదురుగా పడిపోయారు. దీన్ని గమనించిన స్థానికులు గాయాలతో కొట్టుమిట్టాడుతున్న యువకులను పెదబయలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సతీష్ కుమార్ (17) అనే యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందారు మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉండడంతో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో బాధిత యువకుడి కుటుంబీకులు ఆసుపత్రిలో చేరుకుని మృతదేహాన్ని స్వగ్రామం గేదలబందకు తరలించారు. బాధిత యువకుడి తండ్రి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీ ఆర్ టి గా విధులు చేపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

కళ్ళు గీత కార్మికులను కొత్తగా ఏర్పడే ప్రభుత్వమే ఆదుకోవాలి

కే కోటపాడు, జూన్ 3, మేజర్‌న్యూస్: కె కోటపాడు మండలం రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులను నూతన ప్రభుత్వంఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కళ్ళుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర దేవుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హామీలు అమ లు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం గీత కార్మికులకు 5000 కోట్లు బడ్జెట్ నిధులు కేటాయించాలని వాటిని ఖర్చు పెట్టాలని, 2. ప్రమాదవశాత్తు గీత కార్మికులు చనిపోతే 10 లక్షల ఎక్స్గ్రేషియా డిపార్ట్మెంట్ ద్వారా ఇప్పించాలని,3. గీత కార్మికుని పెన్షన్ 5000 పెంచాలని, 4 గీత కార్మికులకు 40% మద్యం షాపులు కేటాయించాలి 5, గీత కార్మికుల కుటుంబానికి బిడ్డలకుపెళ్లి కా నుక కింద లక్ష రూపాయలు ఇవ్వాలి నెల రోజులలో చెల్లించాలి.

6. ప్రతి జిల్లాలో నిరాకల్లు షాపులు పెట్టాలి. 7,ప్రతి గీత కార్మిక కుటుంబానికి విద్యా వైద్యం ఉచితంగా అందించాలి.8, నిడదవోలు లో ఉన్న తాటి బెల్లం కార్పొరేషన్ నిధులు కేటాయించి అభి వృద్ధి చేయాలి9,తాటి చెట్టుకిస్తు 10రూపాయలు చొప్పున కట్టించుకుని తా టి కల్లు అభివృద్ధి చేసి తాడి చెట్టు నరకకుండా కఠిన నిబంధన అమలు చేయాలి. ఈ సమస్యలు పరిష్కరించాలని ఎర్రదేముడు కోరారు.

డివైడర్ ఢీ కొని కారు బోల్తా

మాకవరపాలెం, జూన్ 3, మేజర్‌న్యూస్: మాకవరపాలెంలో డివైడర్ పైకి దూసుకుపోయి కారు బోల్తా పడింది. మాకవరపాలెం మండలం తామరం జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున అనకాపల్లి వైపు నుంచి నర్సీపట్నం వస్తున్న కారు ప్రమాదనికి గురైంది. వర్షం పడటం, ఆపై రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. కారులో ఉన్న వారు చిన్న చిన్న గాయాలతో బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ సెంటర్లో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

రోడ్డు మధ్యలో గోడ ఉండటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అసలే ఈ రోడ్డు ఇరుకుగా ఉంటుంది. అయినా అధికారులు నిర్మించే సమయంలో మధ్యలో రోడ్డును విడదీసి గోడ నిర్మించడం జరిగింది. ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

కూటమి ఘనవిజయం సాధిస్తుంది

మాజీమంత్రి కళా వెంకటరావు

గుర్ల, జూన్ 3, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఘన విజయం సాధిస్తుందనిమాజీ మంత్రివర్యులు చీపురుపల్లి కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకట రావు ధీమా వ్యక్తం చేశారు. రాజాంలో ఆయన స్వగృహంలో తెలుగుదేశం నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకర రమణ మూర్తి తెలుగుదేశం యువజన నాయకులు వల్లూరు భాస్కర్ రావు, సుంకరి ఉపేంద్ర తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి కళా వెంకటరావు మాట్లాడుతూ, రాష్ట్రం గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని,, అనేక ప్రజా సంక్షేమ వ్యవస్థను నాశనం అయ్యాయని అన్నారు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, దేశ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ దురంధరుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర ప్రగతి దేశ అభివృద్ధి సాధ్యమని తెలియజే స్తూ, ఎన్నికలలో ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కష్టపడి పని చేశారని, వారి కష్టం వృధా పోదని పేర్కొన్నారు, ప్రజలు కూడా చైతన్యవంతులై వారి కష్టాలను కడతేర్చుకోవడం కోసం, అభివృద్ధి కోసం కూటమిని ఆదరించారని, తెలుగుదేశం కూటమికి బాసటగా నిలిచారని తెలియజేశారు, అటు రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ ఘన విజయం సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

సార్వత్రిక ఎన్నికలకు కౌంట్ డౌన్ స్టార్ట్ గెలుపు

ఎవరికో తెలియక ఆందోళనలు పార్టీ శ్రేణులు

లక్కవరపుకోట, జూన్ 3, మేజర్‌న్యూస్: దేశంలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రేపు ఉదయం 8 గంటలకు జరుగ నున్నది ఈ సందర్భంగా ఏపీ లో ఏ పార్టీ నెగ్గుతుంది ఎస్ కోట లో ఎవరు గెలుస్తారు అనేధీ కచ్చితంగా ఎవరికీ తెలియక పోవడము తో ప్రధాన పార్టీ లైన టీడీపీ వైసీపీ జనసేన బీజేపీ నాయకులు ఆందోళనలో వున్నారు ఎస్ కోట లో లలిత కుమారి కి సిటింగ్ ఎమ్మెల్యే కడుబండికి పోటీ హోరాహోరీ గా జరిగింది రెండు పార్టీల నాయకులూ గెలుపు కోసం ఓటర్లను ఆకర్సించేందుకు ఎవరికి వారు గట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ ఈ సారి ఓటరు ఎవరి కి ఓటు వేసాడు అనేది కచ్చితంగా చెప్పలేక పోతున్నారు అయినా ఎవరికి వారు మేమె గెలుస్తున్నాం అని బయటకు చెప్పుకున్తున్నా లో లోపల గుబులు గానే ఉన్నట్టు కనిపిస్తున్నారు వైసీపీ నాయకులు సంక్షేమ పథకాలు పొందిన ఓటర్లను నమ్ముకుని గెలుపు పై ధీమాగా వున్నారు ఉద్యోగులు యువకులు టీడీపీ కేడర్ ఓట్లు తమకే పడతాయి కనుక తామే నెగ్గుతున్నామంటూ ధీమా వ్యక్తము చేస్తున్నారు సర్వే లు ఎగ్జిట్ పోల్స్ కూడా కచ్చితంగా ఉన్నట్లు లేక గెలుపు పై అందరూ తలలు పట్టుకుంటున్నారు వీటన్నటికీ చెక్ పెట్టేరోజు మంగళవారం కావడం తో దేశంలోని రాష్ట్రము లోని ప్రజలు ఆత్రంగా ఎదురు చూస్తున్నారు చూడాలి మంగళ వారం సాయంత్రం కి ఎవర్ని గెలుపు వరిస్తుందో.

భారీ వర్షంతో తడిసిన వరిపంట

వంగర, జూన్ 3, మేజర్‌న్యూస్: పిడుగులు,ఉరుములు గాలులతో కూడిన భారీ వర్షాలకు రబీ వరిపంట రైతు లకు నష్టం వాటిల్లింది.ఆదివారం రాత్రి కురిసినభారీ వర్షానికి రైతు నిండా మునిగారు.ఆలస్యంగా వేసిన వరి పంట ఆలస్యంగా పండిన పంటను కోసిన, కోతకు సిద్ధంగాఉన్నటు వంటిరబీ వరి రైతుకు కొంత వరకూ నష్టాల పాల్ జేసిందని రైతులు అందోళ నవ్యక్తం చేస్తున్నారు.కళ్లముందే భారీవర్షానికి వరి చేనితడిసి ముద్దయి పోయింది. గతరాత్రిగాలులు, పిడుగులు, ఉరుములు, మెరుపులు తోకూడిన వర్షం కురిసినవియం విధితమే. ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి గాలికి కోత కోసిన చేని తడిసిపోగా, కోతకు సిద్ధంగా ఉన్నటు వంటి చేనినేలకొరిగివర్షం నీటిలో వరి చెని ముంపునకు గురవ్వటం తో వరి రైతు నస్టాలకు గురవ్వటం తో ఆందోన వ్యక్తం చేస్తున్నారు.ఈ వర్షం వల్ల రబీ సాగు రైతులు తీవ్రంగా నష్టపోయి కనీసం పెట్టుబడైననూ చేతికందని పరిస్థితి కనిపిస్తుండటంతోరైతులు కంట కన్నీ రు పెడుతున్నారు. పంటపొలాల్లోపండిన రబీవరిచేని కోసిన,కోతకు సిద్ధంగా ఉన్నటువంటి వరి చేని నిండా నీటిలో ముంపులో కనిపిస్తుంది.రైతులు పంటచేలు కోతకు సిద్ధంగా ఉన్నటువంటి, కోసిన చేలు పంటపొలాల్లో నేలఉన్నటువంటివరిచేలు రైతుకళ్లముందే తడిసిపోయింది. సోమవారం నాడు నీటిలో ఉన్న చేలను రైతులు ఎండ బెడుతుండటకనిపించింది. పోతుండటం తో చేసింది లేక రైతులుతీవ్ర ఆందోళన లో కొట్టు మిట్టాడుతున్నారు.మెరుపులు, బలమైన గాలులతో ఉరుములతో కూడిన వర్షం కురుస్తుండటంతో ఒక్క వరి రైతే కాకుండా నువ్వు, పెసర తదితర చేలు కూడా వర్షానికి పాడయ్యాయని రైతులుబెంబేటలెత్తిపోతున్నారు. కోసిన వరి చేలుపంటపొలాల్లోఆరబెట్టిన సమయంలో ఈభారీ వర్షం కురవటం వల్లపంట చేలు తడిసి ముద్దయ్యాయి.దీంతో రైతులు ఆరు గాలం శ్రమించి,లక్షలాది రూపాయలు పెట్టుబడిపెట్టి తీరా చేలు పండి ఇంటికివస్తాయన్న సమయంలో భారీ వర్షాలు కు రైతు పండించిన పంటపాడై తీవ్ర నష్టాలకు గురికావలసి వచ్చిందని రైతులుతీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వరి చెనికోసి పంటపొలాల్లో ఉండటంవల్ల వరి ఎన్ను భూమిపైఉండటంవల్ల మొక్కలు మొలిచే ప్రమాదంఉందని రైతులు ఆందోళన చెందుతున్నారుమండలంలో రబీ వరి సాగును మడ్డువలస కుడి కాల్వ ఆయకట్టు గ్రామాలైన మెట్ట మగ్గూరు, ఓని మగ్గూరు, ఒనె అగ్రహారం,సంగాం తదితర గ్రామాల్లో వరి సాగునుచేశారు.

పద్మనాభం జంక్షనలో ఘనంగా సాయిబాబా,

పార్వతమ్మల ఆలయాల వార్షికోత్సవం

బారీగా అన్నదానం కార్యక్రమం

పద్మనాభం, జూన్ 3, మేజర్‌న్యూస్: పద్మనాభం జంక్షన్ లో వేంచేసియున్న సాయిబాబా, పార్వతమ్మల ఆలయాల 21వ వార్షికోత్సవంను ఆలయాల ధర్మకర్త మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) ఆధ్వర్యంలో సోమవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. అయితే గత మూడు రోజుల ముందుగా ధర్మకర్త అప్పల నాయుడు దంపతులు సాయిబాబాకి, పార్వతమ్మలకు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేసారు. అలాగే చివరి రోజు మాజీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ, మాజీ ఎంపీపీ గోపిబాబు, మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, యూత్ అధ్యక్షుడు కె.సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు సాయిబాబా, పార్వతమ్మలకు పూజలు చేసారు.ఈ సందర్భం గా సుమారు ఏడువేల మందికి ఆలయ ధర్మకర్త అప్పలనాయుడు అన్నదానం చేసారు. అయితే ఆలయాల ధర్మకర్త అప్పలనాయుడు వైసీపీ నుండి ఇటీవల టీడీపీకి మారడంతో టీడీపీ నాయకలే తప్ప వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో కానరాకపోవడం విశేషం.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

గొలుగొండ, జూన్ 3, మేజర్‌న్యూస్: గొలుగొండ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా సోమవారం బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గన్న విశ్వనాధుని రాజబాబు విద్యార్థినీ విద్యార్థులను జనరల్ నాలెడ్జి ప్రశ్నలు అడిగారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గన్న ఉపాధ్యాయుడు మురళి మాట్లాడుతూ పిల్లలు అందరూ క్రమశిక్షణగా ఉండాలని కోరారువిశ్రాంత గ్రేడ్ వన్ గ్రంథ పాలకుడు మురళీకృష్ణ నీతి కథలు బోధించారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థులు పాల్గన్నారు.

చెరువుల్లా దర్శనమిస్తున్న పొలాలు

గొలుగొండ, జూన్ 3, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం హైస్కూల్ ప్రక్కన గల జగన్న ఇళ్ళ వద్ద డ్రైనేజీ కప్పేటయంతో ఇళ్లు, చేనుపాకలు జలమయమయ్యాయి. చిటికెల వీధి, హైస్కూల్ వీధిల్లో గల వర్షం నీరు సమీప వబ్బలరెడ్డి రామకఅష్ణ, వబ్బలరెడ్డి దాలినాయుడు తదితర ఇళ్ళలోకి, చెనుపాకల్లోకి నీరు చేరుకుని చెరువుల్లా తలపిస్తుంది. సంబందిత అధికారులు స్పందించి మూసివేసిన డ్రైనేజీనీ తీయించాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఇళ్ళల్లో, రోడ్డుపై వర్షం నీరు ఎటుపోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

గిరిజన గ్రామాల్లో గిరి బాల

నేస్తం వేసవి శిబిరాలు

అరకులోయ, జూన్ 3, మేజర్‌న్యూస్: అరకులోయ మండలంలోని 9 గిరిజన గ్రామాల్లో బాల నేస్తం వేసవి శిబిరాలు నిర్వహించినట్టు జిల్లా గిరి బాల నేస్తం కన్వీనర్ వి.వి.జయ తెలిపారు. అరకులోయలో ఆమె విలేఖరులతో సోమవారం మాట్లాడుతూ గిరి బాల నేస్తం క్లబ్ ఆధ్వర్యంలో ఆసరా చారిటబుల్ సొసైటీ, గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ సహాయ సహకారాలతో వేసవి శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. మండల పరిధిలోని చొంపి, కొత్తవలస,పప్పుడువలస, రేగ, బొండం,దుక్కగుడ, సంఘంవలస, దండబాడు,శరభగుడ గిరిజన గ్రామాలలో 15 రోజులపాటు వేసవి శిబిరాలు నిర్వహించినట్టు ఆమె చెప్పారు. భవిష్యత్తులో చిన్నారులు మంచి ఆలోచన శక్తితో పెరగాలని, ధైర్యంగా మాట్లాడాలని, స్వతంత్రులుగా బతకాలని, సమాజ పోకడ తెలుసుకోవాలనే ఉద్దేశంతో గిరిజన గ్రామాల్లో ప్రత్యేకంగా బాలబాలికల కోసం శిబిరాలు నిర్వహించినట్టు ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటపాటలు పూర్తిగా తగ్గిపోవడంతో పిల్లలకు వినోదం, విజ్ఞానం, వికాసం, శారీరక ఎదుగుదల వంటివి లేకుండా పోయిందన్నారు. దీంతో చిన్నారులు మానసికంగా ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించిన గిరి బాల నేస్తం ప్రతి సంవత్సరం గ్రామాలలో వేసవి శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. వేసవి శిబిరాల్లో పాల్గొన్న తొమ్మిది గిరిజన గ్రామాలకు చెందిన పిల్లలకు అన్నింటా అవగాహన కల్పించి, చైతన్య పరిచి, వారిలో ఉత్సాహాన్ని నింపి అవసరమైన ఆట వస్తువులు అందజేసినట్టు వి.వి.జయ తెలిపారు. గిరి బాల నేస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిబిరాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల బాల నేస్తం కన్వీనర్లు నాగేంద్ర, సీతారాం, సంధ్య, దేవరాజ్, మనోహర్, అనూష, జయలక్ష్మి, నాగేశ్వరరావు, రాధా, చంప, శారద, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.